ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 09, అక్టోబర్ 2024 16 పేజీలు





## ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలందించాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

భారీ వర్షాలు, వరదల సమయంలో మెరుగైన సేవలు అందించిన విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించిన ఉపముఖ్యమంత్రి

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి పటిష్ట ప్రణాళిక - డిప్యూటీ సీఎం

16వ పేజీలో...



# రైట్.. రైట్..!

## ఆంధ్రా టూ తెలంగాణ

రాజమార్గంలో అక్రమ ఇసుక రవాణా

గేట్లు తెరిచిన తెలంగాణ అధికారులు

ఇప్పటికే మల్టీజోన్2లో చర్యలు తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు

అదే తరహాలో మల్టీజోన్1లో చర్యలకు సిద్ధం అవుతున్న పోలీసు ఉన్నతాధికారులు

ముడుపుల రూపంలో లక్షలు గుమ్మరిస్తున్న ఇసుకాసురులు

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం కేంద్రంగా తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన ఆంధ్రా ప్రాంతం నుంచి నిత్యం గంజాయి, అక్రమ ఇసుక రవాణా జరుగుతూ ఉన్నాయి. గత కొంతకాలంగా స్తబ్ధతగా ఉన్న భద్రాచలం సరిహద్దు ప్రాంతంలోని గుండాల ఇసుక ర్యాంపు నుంచి పదుల సంఖ్యలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది. ఆంధ్రా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి తెలంగాణ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ముడుపులతో మచ్చిక చేసుకుని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఒక ఇసుక వ్యాపారి రూ.లక్షల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

మల్టీజోన్ 1లో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలు అత్యధిక స్థాయిలో ఇసుక క్వారీలు కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతాలు పూర్తిగా గోదావరి నది పరివాహక ప్రాంతం కావడం, పుష్కలమైన ఇసుక రీచ్‌లు కలిగి ఉండడంతో రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు ఇక్కడ నుంచి నాణ్యమైన ఇసుక సరఫరా చేయబడుతుంది. అయితే రాష్ట్ర విభజనలో భద్రాచలం డివిజన్ నుండి ముంపు మండలాలుగా పరిగణిస్తూ ఆంధ్ర రాష్ట్రంలో కలుపబడిన నది పరివాహక ప్రాంతం అయిన గుండాల వద్ద రాష్ట్రంలోని అత్యంత నాణ్యమైన, ఖరీదైన ఇసుక పుష్కలంగా ఉండడం తో ఈ ఇసుక రీచ్‌పై అనేకమంది ఇసుక కాంట్రాక్టర్‌ల దృష్టికి కేంద్రీకృతమైంది. అట్టి ఇసుక రీచ్ నుండి గతంలో కొన్ని వేల మెట్రిక్ టన్నుల ఇసుక ను రెండు ప్రదేశాలకు తరలించి డంప్ యార్డ్‌ల ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా తరలించిన ఇసుక రీచ్‌కు ఎటువంటి అనుమ తులు లేవని గతంలో కేసు నమోదు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిన తరువాత ఉచిత ఇసుక పథకం అమలులోకి రాగానే ఆ పథకంలో ఉన్న లూప్‌లైన్‌లను ఆధారంగా చేసుకుని అక్రమ ఇసుక వ్యాపారస్తులు బరితెగించి ప్రశ్నించే ప్రతి ఒక్కరికి పచ్చనోట్లతో నోర్లు మూపిస్తూ విచ్చలవిడిగా వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వివరాలు 2లో..





16వ పేజీలో...



# జిల్లాలో భట్టి, పొంగులేటి విస్తృత పర్యటన

జిల్లాలో సమీక్ష సమావేశాలు

బీఆర్ఎస్‌ను తూర్పారపట్టిన మంత్రులు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అబద్ధపు మాటలు అవినీతితో ప్రజా సంక్షేమాన్ని విస్మ రించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## మావోయిస్టు మృతి

# మావోయిస్టుల దుశ్చర్య

ఇన్‌ఫార్మర్ నెపంతో గ్రామస్తుడిని హత్యమార్చిన వైనం



16వ పేజీలో...

# నేడే అంకుర హాస్పిటల్ ప్రారంభం

16వ పేజీలో...

ankura hospital
for women & children
9M FERTILITY
by ankura hospital

ఇప్పుడు మీకు అతి చేరువలో,
సువిశాలమయిన భవనము
& అధునాతన వైద్య సదుపాయలతో
గొప్ప ప్రారంభోత్సవం
ప్రపంచ స్థాయి సౌకర్యంతో
@ ఖమ్మం
09th | OCT @10 AM



ముఖ్య అతిథులు
శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు
శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు
శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు

గొరిల్లా పార్క్ ఎదురుగా, సీక్వెల్ రోడ్, ఖమ్మం, తెలంగాణ, 507002

# రైట్... రైట్...!



**(మొదటి పేజీ తరువాయి..)**

**-ఆంధ్ర టూ తెలంగాణ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక సరఫరాలో నూతనమైన మార్పులను అమలు చేస్తూ ఇసుక ర్యాంపుల నుండి నేరుగా ఉచితంగా సరఫరా చేసుకోవడానికి అనుమతులు కల్పించింది. అంతేకాకుండా రాష్ట్ర పరిధిలోనే ఇసుక సరఫరా జరగాలని, రాష్ట్ర సరిహద్దులు దాటి ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసింది. ఉచిత ఇసుక పూర్తిగా జిల్లాల కలెక్టర్ల ఆధీనంలో నిర్వహించబడతాయి. ఇసుక రీచ్ నుండి ట్రాక్టర్ ద్వారా కానీ, లారీల ద్వారా కానీ తరలించడానికి లోడింగ్కు, వాహన సరఫరాకు టన్నుకు రూ.500ల నుండి కిలోమీటర్ల వారీగా కేటాయించడం జరిగింది. ఇసుక డంప్ యార్డ్ నుండి ఇసుకను తరలించే ప్రతి వాహనం జీపీఎస్ ట్యాప్ చేసి ఉండాలని ఆదేశించారు. అయితే భద్రాచలం శివారు ప్రాంతంలో ఉన్న ఎటపాక మండలం గుండాల ఇసుక డంప్ యార్డ్ నుండి సమీప ప్రాంత ప్రజలు ఇసుకను వాడుకొనుటకు ప్రభుత్వం కేటాయించిన అధికారులకు టన్నుకు రూ.500ల చొప్పున చెల్లించాల్సి ఉంది. ఇది అవకాశంగా తీసుకున్న అక్రమ ఇసుక వ్యాపారస్తులు సమీపంలో ఉన్న గుండాల, గుండాల కాలనీ, పురుషోత్తపట్నం, రాయన్నపేట వంటి గ్రామాల పేరు మీద ఇసుకను నమోదు చేసుకుని లారీల ద్వారా నింపి భద్రాచలం సరిహద్దు ప్రాంతాలలో వాహనాలను నిలుపుదల చేసి రాత్రి సమయాల్లో భద్రాచలం మీదుగా తెలంగాణ ప్రాంతంలోకి ప్రవేశించి అమ్ముకుని లక్షల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారు. ఆంధ్ర ప్రాంతం నుండి తెలంగాణ ప్రాంతంలోకి ఇసుక సరఫరాకు నిషేధం ఆంక్షలు ఉన్నా అటు ఆంధ్ర అధికారులు కానీ, ఇటు తెలంగాణ అధికారులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రతి రోజు గుండాల ఇసుక డంప్ యార్డ్ నుండి పదుల సంఖ్యలో లారీలు భద్రాచలం మీదుగా హైద్రాబాద్కు తరలి పోతున్నాయని నగ్నసత్యం. అదేవిధంగా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా పగలు, రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా భద్రాచలం పట్టణంకు ఇసుక సరఫరా చేస్తూ లక్షలాది రూపాయలు అక్రమ సంపాదన కూడగట్టుకుంటున్నారు. డంప్ యార్డ్ వద్ద రూ.5వేల నుండి రూ.7వేల వరకు ఖర్చు అవుతున్న ఒక లారీకు తెలంగాణ ప్రాంతంలో రూ.30వేల నుండి రూ.40వేలు లాభాలు చేకూరుతుంది. అదేవిధంగా ఒక ట్రాక్టర్కు రూ.800లు ఖర్చు కాగా ... 3 కిలోమీటర్ల పరిధిలో ఉన్న భద్రాచలం చేరిస్తూ రూ.2500లకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్న నిర్వాహకులకు స్థానిక అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-రాజమార్గంలో అక్రమ ఇసుక రవాణా**

అక్రమ ఇసుక వ్యాపారులకు స్థానిక అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో బరితెగించి ఆంధ్ర నుండి యథేచ్ఛగా ఇసుకను తరలిస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్న మాఫియాకు అధికారులు ఇస్తున్న గౌరవాలు చూసి సామాన్యులు వీరిని ప్రశ్నించడానికి భయపడుతున్నారంటే అతిశయోక్తి కలుగకమానదు. ఇటీవల ఇసుక మాఫియా బరితెగించి వారి దారికి అడ్డు వచ్చిన వారిపై దాడులు నిర్వహిస్తూ మా దారి రహదారి అని, అడ్డు వస్తే ఎంతకైనా తెగిస్తామని హెచ్చరికలు జారీ చేసిన సంఘటనలు కోకొల్లలు. గుండాల నుండి ఇసుకతో బయలుదేరిన వాహనాలు జీపీఎస్ సిస్టం ప్రకారం నమోదు చేసుకున్న ప్రదేశంలో కొద్ది సమయం నిలుపుదల చేసి అనంతరం పురుషోత్తపట్నం మీదుగా రాజుపేట రోడ్డుకు చేరుకుని ఆ రోడ్డు ద్వారా భద్రాచలం శివారులోని కేకే ఫంక్షన్హాల్ సమీపంలోని 36వ నెంబర్ జాతీయ రహదారిపైకి వచ్చి చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని ఇసుక రీచ్ల నుండి వచ్చే వాహనాలలో కలిసి యథేచ్ఛగా రాజమార్గంలో భద్రాచలం బ్రిడ్జి సెంటర్లోని ఫారెస్టు చెక్పోస్టు మీదుగా తరలి వెళ్తున్నాయి. అక్రమ వసూలుకు నిలయంగా మారిన చెక్పోస్టు వద్ద కానీ, ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో కానీ ఎటువంటి తనిఖీలు నిర్వహించకుండా మామూళ్ల మత్తులో అధికారులు అక్రమ ఇసుక వాహనాలకు రాజమార్గం ఏర్పాటు చేశారు.

**-ముడుపుల రూపంలో లక్షలు గుమ్మరిస్తున్న ఇసుకాసురులు**

అక్రమ ఇసుక రాజమార్గంలో భద్రాచలం ప్రాంతం మీదుగా తెలంగాణలో ప్రవేశించడానికి ఇసుక మాఫియా ఇప్పటికే అనేక శాఖల అధికారులకు లక్షల రూపాయలు ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అక్రమ ఇసుక వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన ఒక శాఖకు నెలకు రూ.3లక్షల వరకు ముట్టచెప్తున్నట్లు బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాల్సిన మైనింగ్, టీజీఎండీసీ శాఖలలోని తాత్కాలిక ఉద్యోగులు దగ్గర ఉండి మరీ ముడుపులు తీసుకుని సరిహద్దులు దాటిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాల్సిన ప్రతి శాఖ ముడుపులలో భాగస్వాములేనని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇంతటి స్థాయిలో లక్షల రూపాయలలో ముడుపులు ముట్టచెపుతున్నా అక్రమ ఇసుక రవాణా వ్యాపారస్తులకు వత్తాసు పలుకుతున్నారని ఇటువంటి అధికారులపై ఆయా శాఖల ఉన్నతాధికారులు విచారణ జరిపి కొరడా ఝులిపించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**-ఇప్పటికే మల్టీజోన్2లో చర్యలు తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు**

ఇటీవల కాలంలో మల్టీజోన్2 పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్సైలతో పాటు అనేక జిల్లాలలోని పోలీసు అధికారులపై ఐజీపీ సత్యనారాయణ చర్యలు తీసుకుంటూ ఉత్తర్వులను జారీ చేసిన సంఘటన రాష్ట్రంలోనే సంచలనం అయ్యింది. అదేవిధంగా మల్టీజోన్ 2కు మించి అనేక ఇసుక క్వారీలు, మెటల్ క్వారీలు కలిగి ఉండడం లక్షలాది రూపాయలు ముడుపుల రూపేణా చేతులు మారుతున్నాయనే అభియోగాలు తరుచూ వినిపిస్తుండడంతో మల్టీజోన్1లో కూడా అక్రమ మైనింగ్ వ్యాపారస్తులకు, ప్రత్యక్ష, పరోక్షంగా సహకారం అందిస్తున్న పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

ఇదే గనుక జరిగితే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ముఖ్యంగా 10 మండలాలకు చెందిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తథ్యమనే వాదనలు వినిపిస్తున్నాయి.

# ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రజలకు సేవలు అందించాలి

**ఖమ్మం, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

విద్యుత్శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలనందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్శాఖ పనితీరుపై విద్యుత్శాఖ సిఎండి వరుణ్రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే కాలానికి అనుగుణంగా విద్యుత్ వినియోగం ఎంత ఉన్న అందించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట డిమాండ్ ఉన్న విద్యుత్ సరఫరా అందించామని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలు, వరదల సమయంలో అర్ధరాత్రి సైతం లెక్కచేయకుండా నీళ్లలో పనిచేసిన ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగిని అభినందించారు. ఆపత్కాల సేవలు వేల కట్టలేవని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలకు స్పందించి, త్వరితగతిన పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ దృష్టికి సమస్యలు ఉంటే తీసుకురావాలన్నారు. రాబోయే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 2029-30 వరకు గ్రీన్ ఎనర్జీ 20000 మెగావాట్ల ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వ్యవస్థను మరింత పటిష్ట పర్చడానికి కావాల్సిన బడ్జెట్ను పెట్టుకొని ముందుకుపోతున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారంపడకుండా కావాల్సిన ట్రాన్స్ఫార్మర్లను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గృహజ్యోతికి సంబంధించి 200 యూనిట్లలోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఉమ్మడి ఖమ్మం సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 26లక్షల వినియోగదారులకు లబ్ది చేకూరిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రైతులకు పంటతో పాటు పవర్తో ఆదాయం వచ్చేలా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ ప్లాంట్లు పెడుతున్నామని పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ మోడల్ గ్రామంగా మధిరలోని సిరిపురంను ఎంపిక చేయడం జరిగిందని, గ్రామంలోని ఇళ్లకు కూడా సోలార్ ప్యానల్స్ పెట్టి సోలరైజేషన్ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. సోలార్ గ్రామాలుగా పైలట్ ప్రాజెక్ట్ క్రింద మధిర సిరిపురంతో పాటు, కొడంగల్, అచ్చంపేటల్లో కూడా సౌర విద్యుదీకరణ చేస్తున్నామని ఆయన తెలిపారు.

రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి తలసరి ఆదాయం పెరగాలని అందుకు నాణ్యమైన కరెంట్ అందించడంలో కీలకమైన పాత్ర విద్యుత్శాఖదని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి పొలంబాట కార్యక్రమం చేపడుతున్నారని, వంగిన పోల్లు, వదులుగా, వ్రేలాడుతూ ఉన్న లైన్లు ఉండకూడదని, అన్నింటిని సరిచేయాలని సూచించారు. కరెంట్ పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రాణం చాలా విలువైనదని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల షెడ్లను తనిఖీ చేయాలని, మరల ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు ఉండకూడదని ఉప ముఖ్యమంత్రి అన్నారు. లైన్మెన్లకు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటాయని, వారి ప్రవర్తన బాగుండాలని అప్పుడే ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పడతాయని వారిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు వ్యవస్థలో మార్పులు వస్తున్నాయని అందుకు అనుగుణంగా శిక్షణ అందిపుచ్చుకుని ముందుకు పోవాలని అన్నారు. విద్యుత్శాఖకు ప్రత్యేకంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారికి ఆధునిక సాంకేతిక తర్ఫీదు అందించాలని ఇందుకు శిక్షణ కళాశాల ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు శిక్షణతోనే మరింత అభివృద్ధిలోకి వెళతామని చెప్పారు. విద్యుత్శాఖలో పదోన్నతులు కల్పించాము ఖాళీలను పూర్తి చేయడానికి త్వరలో నియామక ప్రకటన వెల్లడిస్తామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్కు విద్యుత్ చాలా అవసరం కనుక నిరంతరం వాటిపై పర్యవేక్షణ ఉండాలని, ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎటువంటి విద్యుత్ ఫిర్యాదులకైనా 1912కి ఫోన్ చేయాలని ప్రజలను కోరారు. విద్యుత్శాఖ ఉద్యోగస్తుల పిల్లల గురించి ఒక పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు ఉప ముఖ్యమంత్రి అన్నారు.

సమీక్షలో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ శాఖకు రూ.30కోట్ల నష్టం వాటిల్లిందని, అర్ధరాత్రి సైతం లెక్క చేయకుండా నీళ్లల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేశామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు చాలా వరకు తగ్గించామని ఆయన అన్నారు. తండాలలో విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీఎండి అన్నారు. ఓవర్లోడ్ ఉన్న చోట 43శాతం సామర్థ్యాన్ని పెంచామని తెలిపారు. కొత్త సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామన్నారు. ప్రత్యామ్నాయ సరఫరా అందించడానికి 33/11 కెవి ఇంటర్లింకింగ్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి ఏర్పాటు చేశామని తెలిపారు. బ్రేక్ డౌన్లు నెలకొన్నప్పుడు వెంటనే పునరుద్ధరించడానికి రియల్ టైం డాటా అక్విజిషన్ ద్వారా సమాచారం వెంటనే సంబంధిత అధికారికి వెళ్లుతుందని వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపడతారన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో అత్యంత ధైర్య సాహసాలతో విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. విద్యుత్ వినియోగం అనుగుణంగా ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. పంట పొలాల్లో వంగిపోయి ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలన్నారు. ఎప్పుడు ఫోన్ చేసిన క్రింది స్థాయి సిబ్బంది స్పందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. లైన్మెన్ల పనితీరుపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. అనంతరం సిఎండి, భారీ వర్షాలకు అర్ధరాత్రి సైతం లెక్కచేయకుండా మెరుగైన సేవలు అందించిన అధికారులకు మెమెంటో ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, మాలోతు రాందాస్ నాయక్, ఇంచార్జ్ డైరెక్టర్ బి.అశోక్కుమార్, ఇంచార్జ్ డైరెక్టర్ టి.సదర్లాల్, ఇంచార్జ్ డైరెక్టర్ వి.తిరుపతిరెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్, సిజియంలు కె.రాజుచౌహాన్, కె.కిషన్, కె.ఎన్.గుట్ట, బికం సింగ్, సర్కిళ్ల ఎస్ఈలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు చిక్కిన గంజాయి ముఠా

**5 కేజీల గంజాయి, కారు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**11 మందిపై కేసు, రిమాండ్‌కు తరలింపు**

**విలేకరుల సమావేశంలో ఏసిపి రఘు**





*సత్తుపల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*
జల్సాలకు అలవాటుపడి సలువుగా డబ్బులు సంపాదించాలని ఒక కారు, ఒక మోటరు సైకిల్‌ను దొంగలించి ఈ వాహనాల ద్వారా తేలికగా గంజాయిని స్మగ్లింగ్ చేసి సత్తుపల్లి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలకు అమ్మి సొమ్ము సొమ్ము చేసుకుటున్నటువంటి గంజాయి ముఠా ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన ఉదంతం వెలుగుచూసింది. ఇటీవల కాలంలో సత్తుపల్లి పట్టణంతోపాటు చుట్టు ప్రక్కల గ్రామాల్లోని ప్రభుత్వ నిషేధిత గంజాయికి యువకులు అలవాటు బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకుంటున్నారు. ఈ గంజాయికి కళాశాల పిల్లలతో పాటు పలువురు యువకులు సైతం ఆకర్షితులై తమ ఆమూల్యమైనటువంటి జీవితాలను నాశనం చేసుకుంటున్న సంఘటనలు రోజు రోజుకు పెరిగిపోతుండటంతో పోలీసులునిఘాను ఉధృతం చేశారు. దీనిలో భాగంగా 6వ తేదీన మండల పరిధిలోని మేడిశెట్టివారంపాలెం అడ్డరోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేపతుండగా ఆరుగురు వ్యక్తులు కారు మరియు మోటార్ సైకిల్‌పై వచ్చి పట్టుబడ్డారు. వీరిని పోలీసులు విచారించగా, వారు చేస్తున్నటువంటి గంజాయి వ్యాపారాన్ని పోలీసుల విచారణలో వివరించారు. సత్తుపల్లికి చెందిన ఐదుగురు, కిష్టారం గ్రామానికి చెందిన ఐదుగురు, ఏలూరు జిల్లా జనార్ధనవరంకు చెందిన ఒక వ్యక్తితో కలిపి మొత్తం 11 మంది ఈ గంజాయిని 52 మందికి విక్రయించి సొమ్ము చేసుకుంటుడగా, ఇందులో 71 మంది మేజర్లు, 11 మంది మైనర్లు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. పోలీస్ స్టేషన్‌లో కల్లూరు ఏసిపి అని శెట్టి ఆధ్వర్యంలో సిఐ టి. కిరణ్, వేంసూరు ఎస్ఐ వీర ప్రసాద్ సమక్షంలో విలేకరులకు ఈ విధంగా వివరించారు. మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన పాశం వెంకట శివరామకృష్ణ, కొమ్ము మనోవర్ధన్ (సత్తుపల్లి) ఆరుమళ్ల తరుణ్ కుమార్, వేల్పుల పుల్లారావు (సత్తుపల్లి ), కువ్వారపు దివాకర్ (కిష్టారం), నున్నా నవీన్ (తాళ్లమడ), వెలిశాల వినయ్ (సత్తుపల్లి), నున్నా నవీన్ అనే వ్యక్తులు గత కొన్ని రోజుల క్రితం చింతలపూడి మండలం, సీతానగరం గ్రామం దగ్గర ఒక కారు, ఒక మోటారు సైకిళ్‌ను దొంగతనం చేసి ఆంధ్రా వరిస్సా సరిహద్దులో ఉంటున్న భగవాన్ అనే వ్యక్తి దగ్గర తొలుత మూడు కేజీల గంజాయిని కొనుక్కొని వచ్చి ప్యాకెట్లుగా తయారు చేసి అమ్ముతున్నట్లు విచారణలో తేలిందని ఆయన అన్నారు. ఈ భగవాన్ అనే వ్యక్తి గతంలో సింగరేణిలో పని చేసే సమయంలో పరిచయం అవడం వల్ల ఆంధ్రా, ఒరిస్సా బార్డర్‌లో ఉన్నటువంటి ఆవులపాక వెళ్లి ఇతని దగ్గర గంజాయిని తీసుకొచ్చి ఆరుగురు వ్యక్తులు చుట్టు ప్రక్కల గ్రామాల వారికి విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిపారని ఏసిపి రఘు తెలిపారు. ఈనెల 6వతేదీన వాహనాలు తనిఖీ చేస్తుండగా మేడిశెట్టివారి పాలెం అడ్డరోడ్డు వద్ద ఒక కారు, రెండు ద్విచక్రవాహనాలు, కారులో 5 కేజీల 845 గ్రాముల గంజాయి ఉందని దీని విలువ కేజీ రూ. 25 వేల చొప్పున మొత్తం 1 లక్షా 46 వేల 125 విలువైన గంజాయిని, ఒక షిఫ్ట్ డిజైర్‌కారు, రెండు మెటార్ సైకిళ్లు, 5 సె ల్ ఫోన్‌లు ఈ ముఠా నుండి స్వాధీనం చేసుకొని 11 మందిపై కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు పంపినట్లు ఏసిపి రఘు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టంలో ఎవరైనా వ్యక్తులు గంజాయి కొన్నా గానీ, అమ్మినా గానీ గంజాయి పీల్చినా వారిపై పీడీ కేసులు నమోదు చేయనున్నామని ఇట్టి సమాచారాన్ని పోలీసులకు అందజేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచి తగిన రివార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఏసిపి రఘు తెలిపారు. గంజాయి ముఠాను చాకచక్యంగా పట్టుకున్నందుకు సత్తుపల్లి సీఐ టి. కిరణ్‌ను, వేంసూరు ఎస్ఐ వీర ప్రసాద్ మరియు పోలీస్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ప్రసంశించారు.

## బొగ్గులో బయటపడ్డ మృతదేహం

*- కేటీపీఎస్ 5వ దశ కోల్ ప్లాంట్ బీవోబీఆర్ వ్యాగన్‌లో వచ్చిన మృతదేహం*

*- సుజాతనగర్ మండలం సీతంపేటబంజరకు చెందిన వ్యక్తిగా గుర్తింపు*

*- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పట్టణ ఎస్సై*





*పాల్వంచ క్రైం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*
ఎప్పటిలాగే మంగళవారం ఉదయం కూడా రుద్రంపూర్ నుంచి బీవోబీఆర్ వ్యాగన్ ద్వారా బొగ్గు వచ్చింది. కేటీపీఎస్ 5వ దశ కోల్ ప్లాంట్‌లో బొగ్గు అన్‌లోడ్ చేస్తున్న సమయంలో అందరూ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. బీవోబీఆర్ వ్యాగన్‌లో ఒక మగవ్యక్తి మృతదేహం బయటపడింది. బొగుపెల్లల్లో కలిసి వ్యక్తి మృతదేహం లభ్యం కావడంతో అక్కడున్న కార్మికులు షాకై వెంటనే కేటీపీఎస్ అధికారులకు, ఎస్పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా అతని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా అసలు విషయం బయటపడింది. సుజాత నగర్ మండలం సీతంపేటబంజర గ్రామానికి చెందిన గుగులోత్ రమేష్ (40) అని, కూలీపనులు చేసుకొని జీవిస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణ ఎస్సై సుమన్ అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వెంటనే అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అసలు వ్యక్తి మృతదేహం బొగ్గు వ్యాగన్‌లో ఎలా వచ్చిందనే విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

## ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలు సందర్భంగా ఆటల పోటీలు



*రుద్రంపూర్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మహిళలకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఏరియా సేవా అధ్యక్షురాలు మధురవాణి శాలెంరాజు పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. బుధవారం రుద్రంపూర్ ప్రగతి వనంలో ఫ్యామిలీ డే, బతుకమమ వేడుకలు నిర్వహించనున్నామని, ఈ పోటీలు నిర్వహిస్తున్నా మని, విజేతలకు వేడుకల సందర్భంగా బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా అద్యక్షురాలితో పాటు లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత, సేవా సమితి కో ఆర్డినేటర్ సాగర్, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల సంబురాలు



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణంలో కొత్తగూడెం బీజేపీ కో కన్వీనర్ బుడగం రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు నిర్వహించారు. హర్యానా, జార్ఖండ్, రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించిన క్రమంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో బాణసంచా పేల్చి మిఠాయిలు పంచడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. దేశ ప్రజలు బీజేపీ వెన్నంటే ఉన్నారని,ప్రజలునరేంద్రమోడీ నాయకత్వంను కోరుకుంటున్నారని నిరూపితమైందని అన్నారు. దేశ సమగ్రతకు, సమగ్ర అభివృద్ధికి బీజేపీ నరేంద్రమోడీ నాయకత్వం అవసరమని అన్నారు., ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు దున్నపోతుల రాజు, కాల్వ ప్రసాద్, బాలు, ఆనంద్, శ్రీను, సుధాకర్, మల్లేష్, ప్రతాప్, తిరుపతయ్య, లక్ష్మి, మల్లేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నవరాత్రి పూజల్లో పాల్గొన్న కోనేరు చిన్ని



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*
అమ్మవారి నవరాత్రుల సందర్భంగా రైటర్‌బస్తీ పెద్దమ్మతల్లి గుడిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దుర్గాదేవి అమ్మవారిని ఆరవరోజు మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక గోత్రనామార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పరమేష్ యాదవ్, గుడి కమిటీ సభ్యులు దారా రమేష్, అయితా ప్రకాష్, పల్లపోతు వాసు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు వితరణ



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరిగూడెం, రాహుల్‌గాంధీనగర్, వెంగళరావు కాలనీ, మార్కెట్ ఏరియాలోని మొత్తం 9 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రతీ అంగన్‌వాడీ కేంద్రానికి నాలుగు కుర్చీలు, ఫ్యాన్లను పాల్వంచ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వితరణ చేశారు. లయన్స్ క్లబ్ మెంబర్లు, పాల్వంచ ప్రముఖ డాక్టర్ బాలయ్య, డాక్టర్ వసుంధరదేవి దంపతులు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుంధరదేవి మాట్లాడుతూ... ఇలాంటి సహాయక కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేస్తామని అన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు కింద కూర్చోవడానికి ఇబ్బంది అవుతుందని, వారిని దృష్టిలో ఉంచుకొని అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, వెంకటరమణ, రజియా, దుర్గ, రమ్య, జయ, జానకీ, సృజన, ఆయాలు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన కొత్వాల

*పాల్వంచ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ పాలకవర్గం సభ్యుడు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. మంగలవారం హైదరాబాద్ సెక్రటరియేట్‌లో టీజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాలతో పాటు రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, ఎండీ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి బొకేలతో సన్మానించారు.

## మిల్స్ కాలనీ ఠాణా ఇన్‌స్పెక్టర్‌గా జె.వెంకటరత్నం

*పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త*
వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల పోలీసు ఇన్స్‌పెక్టర్‌ల బదిలీలు జరిగాయి. వీటిలో భాగంగా మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా జె.వెంకట రత్నం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకంక్షలు తెలిపారు.




# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో మహాలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పర్ణశాలకు వచ్చిన యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



**-దుమ్ముగూడెంలో..:** దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారి శ్రీమహాలక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**-సీతారాంపురంలో :** సీతారాంపురం గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు రాఘవశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



## విస్తృతంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**సారపాక, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలం భారతీయ జనతా పార్టీ సారపాక పట్టణ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులు రాష్ట్ర బీజేపీ సభ్యత్వ సహాప్రముఖ్, గోలి మధుసూదన్‌రెడ్డి, ఎండోమెంట్ కో.కన్వీనర్ సుదర్శన్‌ప్రసాద్ థివారీ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు వెంకట్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు చిలుకూరు రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు మాట్లాడుతూ .. భారత ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో జాతీయ అధ్యక్షుడు బీపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసి మండలంలో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో గుగులోత్ బాలునాయక్, వెలిశెట్టి రామారావు, భూక్య వెంకట్, చుక్కపల్లి బాలాజీ, దుప్పటి సురేష్, మాధినేని సతీష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## తులసమ్మ చెరువు మరమ్మత్తులు చేపట్టాలి

**-రైతాంగానికి త్రిఫేజ్ విద్యుత్ సరఫరా అందించాలి**

**-సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



పౌలూరుపేట గ్రామశివారులో ఉన్న తులసమ్మచెరువుకు మరమ్మత్తులు చేపట్టాలని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ రైతాంగానికి త్రిఫేజ్ విద్యుత్ సరఫరాను అందించాలని దుమ్ముగూడెం మండలం సీపీయం పార్టీ కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పౌలూరుపేట గ్రామ సీపీయం పార్టీ గ్రామశాఖ 12వ శాఖ మహాసభ ఉబ్బా భద్రయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ శాఖ మహాసభలో కారం పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ .. పౌలూరిపేట, గంగారం, కొత్తనారాయణరావుపేట గ్రామాలకు చెందిన రైతాంగానికి సాగునీరు అందించే తులసమ్మ చెరువు మరమ్మత్తులు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, త్రిఫేజ్ విద్యుత్ సరఫరాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త రేషన్‌కార్డులు, కొత్త పెన్షన్‌లను మంజూరు చేయాలన్నారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మర్మం చంద్రయ్య, సరియం ప్రసాద్, సీతారామయ్య, సుబ్బయ్య, సుబ్బరాజులు, నాగేశ్వరరావు, రాజబాబు, వెంకటేశ్వర్లు, వీరభద్రం, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ఆధ్వర్యంలో వితరణ

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకుడు డా.డీ.ఎన్.కుమార్ తన కుమారుడు రాహుల్ జన్మదినంను పురస్కరించుకుని మారుమూల గిరిజన గ్రామమైన రామచంద్రాపురంలో 34 కుటుంబాలకు రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం అధ్యాపక బృందం చేతులమీదుగా సుమారు రూ.90వేల విలువ గల నిత్యావసర వస్తువులను,దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ డా.డీ.ఎన్.కుమార్,ప్రతిభ దంపతుల కుమారుడు రాహుల్‌ను దీవించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ డైరెక్టర్ టీ.వీ.పీ.సీ.శాస్త్రి, విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు వర్మరాజు, ఉప ప్రధానోపాధ్యాయుడు ఎం.వీ.ఎల్.ఎన్.నరసింహారావు, గుమ్మడి భారతి, ఉపాధ్యాయులు గురజాల రామారావు, బిట్రగుంట క్రాంతికుమార్, షేక్ ఉస్మాన్, కొంగూరి ప్రదీప్, మీసాల మాధురి, ఇనప్కోళ్ళ శ్రావణి, ఆనంద్, తిరుమలరావు, హరిప్రసాద్, మడకం చందు, అమీనా, మోహన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాల ఎంపికకు విద్యార్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :**



2024 - 2025 విద్యాసంవత్సరంకు గాను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు మాత్రమే చెందిన అర్హులైన 6,7,8,9వ తరగతి గిరిజన విద్యార్థిని, విద్యార్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ధరఖాస్తులకు విద్యార్థుల యొక్క కులం, నివాసం, ధృవీకరణ, తల్లిదండ్రుల ఆదాయం ( మీ సేవా ద్వారా జారీ అయిన) ధృవీకరణ పత్రాలు జతపరిచి ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం నందు సమర్పించాలని ఆయన అన్నారు. మొత్తం 38 ఖాళీ అయిన సీట్లకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రవేశాలకు ఎంపిక లాటరీ పద్ధతిలో ఈ నెల 22వ తేదీన ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలుపుతూ మరిన్ని వివరాలకు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలని సూచించారు.

## శ్రీమహాలక్ష్మిదేవిగా కనకదుర్గమ్మవారి దర్శనం

**సారపాక, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో సాకేతపురం వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి కనకదుర్గమ్మ వారిని ప్రతిష్టించి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో మంగళవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని మండపం వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజా కార్యక్రమలను నిర్వహించారు. సుమారు 50 మంది మహిళలు హాజరయ్యారు. అదేవిధంగా మండపం వద్ద జీ.ఎన్.బీ.జనార్ధన్‌రావు,సూర్యకుమారి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించగా ... సుమారు 150 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం కొత్తచెరువు రాఘవేంద్ర ప్రసాద్‌చే ప్రవచనం, సాకేతపురి మాతృమండలి వారిచే లలిత, విష్ణు, సహస్రనామ స్తోత్ర పారాయణం, హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, వై.వీ.రమణ, కోశాధికారి గోపి, కిషోర్‌బాబు, కమల్‌సాహు, ఎస్.వీరాంజనేయులు, గోవర్ధన్, శ్రీరామ్, ఎస్.శ్రీనివాసరెడ్డి, తాతినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపురసుందరీదేవిగా అమ్మవారం దర్శనం


**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు మంగళవారం భక్తులకు శ్రీబాలత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. అదేవిధంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యన్నదానం జరపడం విశేషం. కావున మంగళవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రగతివీవో ఆధ్వర్యంలో నేడు బతుకమ్మ సంబురాలు

చుంచుపల్లి, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:



మండలంలోని గౌతంపూర్ పంచాయతీ పరిధిలో ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు వీవో పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి బతుకమ్మ సంబురాలు ప్రారంభించడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ బతుకమ్మలను తీసుకొని రావాలని కోరారు. బతుకమ్మలను ముస్తాబు చేసుకొని వచ్చిన వారికి మొదటి బహుమతి రూ.3 వేలు, రెండవ బహుమతి రూ2 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా కన్సోలేషన్ బహుమతులు కూడా ఉంటాయని, గౌతంపూర్‌లోని సింగరేణి సూపర్‌బజార్ ఎదురుగా ఉన్న స్థలంలో ఈ వేడుకలు జరుగుతాయని, మరింత సమాచారం కోసం 8185888818, 8096770066 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులో డీఎస్పీ విచారణ



చంద్రుగొండ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఒక దళిత మహిళను మాయమాటలతో ఓ వ్యక్తి లొంగదీసుకొని అనంతరం కులం పేరుతో దూషించిన కేసు విషయమై మంగళవారం రాత్రి కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ విచారణ జరిపారు. వివరాలిలా ఉన్నాయి... బెండాలపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ హమీద్ ఓ దళిత మహిళ (32)ను రెండు నెలల క్రితం లొంగదీసుకొని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం కులం పేరుతో దూషిస్తూ వేదింపులకు పాల్పడుతున్నాడు., బాధిత మహిళ ఫిర్యాదు మేరకు ఏఎస్సై పాపారావు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, లైంగికదాడి కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయమై డీఎస్పీ స్థానికంగా విచారణ జరిపారు. డీఎస్పీ వెంట జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సై రాణా ప్రతాప్‌కు గోల్డ్‌మెడల్ ప్రధానం



జూలూరుపాడు, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

స్థానిక జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బాణోత్ రాణాప్రతాప్‌కు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా గోల్డ్ మెడల్‌ను ప్రధానం చేశారు. వరంగల్ జిల్లాలో నిర్వహించిన పోలీస్ డ్యూటీ మీట్‌లో ఆయనకు గోల్డ్‌మెడల్ వచ్చింది. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బహుకరించారు., ఎబిలిటీ సబ్జెక్టులో జోన్‌లో ప్రథమ బహుమతి సాధించి గోల్డ్‌మెడల్ అందుకోవడం పట్ల జిల్లా అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ఒక చోట అనుమతి .. మరో చోట తవ్వకాలు

భువనగిరి, ప్రభాతవార్త :

జిల్లాలో లీజుదారులు ఒక అనుమతి తీసుకుని, మరో చోట తవ్వకాలు సాగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. మరికొందరు అనుమతి పొందిన ప్రాంతం హద్దులు దాటి తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సి న రాయల్టీలో భారీగా కోత పడుతుంది. సర్వేలో వెల్లడైన వివరాల ప్రకారం కొంతమంది మైనింగ్ యజమానులకు నోటీసులు జారీ అయ్యాయి. తీవ్రత ఆధారంగా పెనాల్టీ వేసే ప్రయత్నాలు చేస్తుండడంతో బొమ్మలరామారం మండలంలో పదుల సంఖ్యలో క్రషర్‌లు నిర్వహించే ఒక క్వారీ యజమాని రాష్ట్ర స్థాయిలోతనకు ఒక కీలకనేతతో పరిచయాలు ఉన్నాయని, క్వారీల జోలికి వస్తే ఎంతటి స్థాయి అధికారి అయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదంటూ చెప్పడం గమనార్హం.

# రాజశేఖర్‌కు దేశ ప్రధాని ప్రశంస కొత్తగూడానికే గర్వకారణం

### - సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

జిల్లాలోని కొత్తగూడెం వాసి మొక్కల రాజశేఖర్‌ను స్వయంగా దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రశంసించడం జిల్లాకే గర్వకారణమని సేవ్



కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. మంగళవారం మొక్కల రాజశేఖర్‌కు మద్దతు తెలుపుతూ ఆయనతో కలిసి మొక్కలు నాటారు. శాలువ కప్పి సత్కరించి ఆయన చేస్తున్న ప్రకృతి ఉద్యమాన్ని కొనియాడారు. ఎన్ని కష్టాలు వచ్చినా, నష్టాలు వచ్చినా ప్రతీ రోజు ఒక మొక్కను నాటుతూ ముందుకు వెళ్తున్న తరుణంలో ఆయన సేవలను ప్రధాని ప్రసంశించడం కూడా మన జిల్లాకు ఎంతో గర్వకారణమని అన్నారు. మొక్కల రాజశేఖర్ మరింత ముందుకు నడవాలని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## బీజేపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమం



చుంచుపల్లి, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా దేశ వ్యాప్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందని మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ అన్నారు. మంగళవారం



మండలంలోని గాంధీకాలనీలో జరిగిన సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. హర్యానా రాష్ట్రంలో బీజేపీ గెలుపొందిన సందర్భంగా సంబురాలు జరుపుకున్నారు. అందరికీ స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు, పైడిపాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, సువర్ణకంటి మోహన్‌రావు గౌడ్, బానోత్ గణేష్, కూరపాటి రామారావు, శంకర్ నాయక్, ఉమా, సరోజిని, శంకర్, మాధవి, గురులక్ష్మీ, రాజేశ్వరిలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవేందర్‌రావు



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

పట్టణంలోని పలు వార్డుల్లో ఇటీవల మృతి చెందిన నాయకులు, కార్యకర్తల కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వనమా రాఘవేందర్‌రావు మంగళవారం పరామర్శించారు. పట్టణంలోని రామాటాకీస్ ఏరియాకు చెందిన సీనియర్ నాయకుడు గుడివాడ రామలక్ష్మణ్ గత కొద్ది రోజుల కిందట మరణించారు. ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి గుండెధైర్యాన్ని చెప్పి సంతాపం వ్యక్తం చేశారు. 5వ వార్డులో ఇటీవల మరణించిన గంగాహుస్సేన్ బస్తీకి చెందిన కార్యకర్త పద్మ తల్లి తలారి కాంతమ్మకు, ప్యూన్‌బస్తీకి చెందిన మద్దెల వెంకట్ భార్య కనకలక్ష్మీ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాఘవతో పాటు కౌన్సిలర్లు వేముల ప్రసాద్, అంబుల వేణు, దూడల బుచ్చయ్య, మాజీ ఆత్మకమిటీ ఛైర్మన్ బత్తుల వీరయ్య, అన్వర్‌పాషా, తలుగు అశోక్, ఎండీ నిజాం, ఎస్‌కే హమీద్, పిల్లి కుమార్, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, నరేందర్, హైమతీలు ఉన్నారు.

## జీవోనంబర్ 76 ప్రకారం ఇంటి పట్టాలు పంపిణీ చేయాలి

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

జీవోనంబర్ 76 ప్రకారం ఆన్‌లైన్ ద్వారా ఇంటి పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీవో నంబర్ 76ను ప్రవేశపెట్టగా సుమారు 2 వేల మందికి పైగా ధరఖాస్తులు చేసుకున్నారని, ధరఖాస్తుతో పాటు డబ్బులు కూడా కట్టారని, ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని, ఎన్నికలు జరిగి పది నెలలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభించకపోవడంతో ఇళ్ల కొనుగోలు, అమ్మకాలు జరపక ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పట్టాల పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, హరికృష్ణ, మురళీ, తనుష్, సాయి పాల్గొన్నారు.

## డీజీపీఎస్, ఈటీఎస్ సర్వేతో వెలుగులోకి అక్రమాలు

భువనగిరి, ప్రభాతవార్త :

జిల్లాలో నిబంధనలను అతిక్రమించి మైనింగ్ లీజుదారులు యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు. సహజ వనరులను కూడా వదలడం లేదు. వీటిపై కొరడా ఝులిపించేందుకు ఆలస్యంగా నిద్రమత్తులో నుంచి మేల్కొన్న అధికార యంత్రాంగం డీజీపీఎస్, ఈటీఎస్ సర్వేలో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగు చూస్తున్నట్లు తెలుస్తుంది.

## విలీన సభను జయప్రదం చేయండి : నిమ్మల రాంబాబు



పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో జరిగుఏ టీయూసీఐలో ఇఫ్టూ విలీన సభను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమ్మల రాంబాబు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణం సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పోస్టర్లను ఆవిష్కరించారు. విప్లవ పార్టీల కలయిక, ప్రజా ఉద్యమాలకు మంచి పరిస్థితులను కల్పిస్తుందని, సుమారు 18 రాష్ట్రాల్లో నిర్మాణం కలిగి ఉన్న మూడు విప్లవ పార్టీల అనుబంధ కార్మిక సంఘాలు ఒకే సంఘంగా ఏర్పడబోతున్నాయని అన్నారు. సంఘానికి ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా టీయూసీఐ నామకరణం చేబోతున్నారని, అందులో ఇఫ్టూ విలీనం అవుతున్నందున 20వ తేదీన జరిగే సభకు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రమేష్, పూనెం రమేష్, తాటి నాగరాజులు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో వైభవంగా దేవీ నవరాత్రులు

### - మహాలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం



పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 6వ రోజు వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రబాత సేవ, అమ్మవారికి ప్రాత:కాలార్చన, లక్ష్మీగణపతి అనుష్టానములు, వేద పారాయణం, నవగ్రహ జపం, సూక్త, మన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణం, శ్రీచక్రర్చాన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం జరిగింది. ఆలయ ఈవో రజినికుమారి తగిన ఏర్పాట్లు చేశారు. 6వ రోజు అమ్మవారి శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నపాల్వంచకు చెందిన శ్రీ సంతోషిణి నాట్య కళానిలయం వారిచే నృత్యప్రదర్శన చేశారు. బుధవారం మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## డ్యూటీమీట్‌లో సిల్వర్ పతకాలు సాధించిన ఎస్సై స్వప్న



చంద్రుగొండ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

పోలీస్‌శాఖ పరంగా వరంగల్‌లో నిర్వహించిన డ్యూటీమీట్‌లో చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. వరంగల్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా చేతుల మీదుగా మంగళవారం ఎస్సై స్వప్న మెడల్స్ అందుకున్నారు. హైదరాబాద్ పోలీస్ అకాడమీకి ఆమె ఎంపికయ్యారు. త్వరలో జరిగేఉ జాతీయస్థాయి పోలీస్ డ్యూటీమీట్‌లో ఆమె పాల్గొననున్నారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన డ్యూటీమీట్‌లో స్వప్న మొదటి స్థానంలో నిలిచారు. కాగా రీజినల్ స్థాయిలో ఆమె రెండు పతకాలు సాధించారు. ఎస్సై పతకాలు సాధించడం పట్ల పోలీస్ సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీజీ మార్క్‌ఫెడ్ పాలకవర్గం సమావేశంలో పాల్గొన్న కొత్వాల




పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ 30వ పాలకవర్గం సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ మార్క్‌ఫెడ్ భవనంలో జరిగిన పాలకవర్గం సమావేశంలో డైరెక్టర్, ఉమ్మడి జిల్లాల చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుతో పాటు ఇతర పాలకవర్గం సభ్యులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. సందర్భంగా నూతన ఎండీ, చైర్మన్‌లుగా బాధ్యతలు చేపట్టిన వి.శ్రీనివాసరెడ్డిని, మార రంగారెడ్డి, వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌లను కొత్వాల సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

### - కిన్నెరసానిని సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్





పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

కిన్నెరసాని ప్రాజెక్టు పర్యటనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కిన్నెరసాని పాజెక్టు పార్కు అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు పార్కులో చేయాల్సిన అభివృద్ధి పనులు, పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో భాగంగా ఆయన పార్కులో పిల్లలు ఆడుకోవడానికి జారుడు బండ, వెదురుతో నీడ సౌకర్యం, పర్సనల్ బోటింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, పర్యాటకులు భోజనాలు చేయడానికి వీలుగా కోతులు ఇబ్బంది లేకుండా షెడ్లు చుట్టూ మెసే ఏర్పాటు చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా క్యాంటీన్లు ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో తినుబండారాలు, టిఫిన్లు, భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాజెక్టు పర్యటనకు వచ్చే పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరేలా వెలగ, మారేడు, కరక్కా, అల్లనేరేడు, బంక నక్కేరు, తాండ్ర వంటి మొక్కలను వరుస క్రమంలో నాటించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పెరుకులేషన్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు కావాల్సిన ప్రతిపాదనలు వారం రోజుల్లో పంపించాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో నారాయణ, ఏఈ సురేష్, బీట్ ఆఫీసర్ రాములు పాల్గొన్నారు.

## మృత్యువాత పడిన పెరటికోళ్లు

చంద్రుగొండ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:



పొదుపుసంఘాల మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు మహిళావక్తి పతకం ద్వారా పంపిణీ చేసిన పెరటికోళ్ల పెంపకం బెడిసి కొట్టింది. తమకు సరఫరా చేసిన కోడిపిల్లలు మృత్యువాత పడ్డాయని ఎంపీడీవో బయ్యారపు అశోక్‌కు మంగళవారం బాధితులు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రమైన చంద్రుగొండతో పాటు వంకనంబర్, తిప్పనపల్లి, బెండాలపాడు గ్రామాల్లో రెండు నెలల వ్యవధిలో వివిధ గ్రూపులకు 30 ఊనిట్లను పంపిణీ చేశారు. 50 పిల్లలతో కూడిన యూనిట్ ధర రూ.5500. నాసిరకం పిల్లలు కారణంగానే మృతి చెందాయని లబ్ధిదారులు అంటున్నారు. 30 యూనిట్లలో 23 యూనిట్లలోని కోడి పిల్లలు మృతి చెందినట్లు లబ్ధిదారులు చెప్తున్నారు. ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## తెలంగాణ ఉద్యమకారుడు కొత్త కృష్ణారెడ్డి సంస్మరణ సభ



పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకభూమిక పోషిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితం అంకితం ఇచ్చిన ఉద్యమనాయకుడు కొత్త కృష్ణారెడ్డి 9వ వర్ధంతి సభను మంగళవారం పాల్వంచలో నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు మంజూర్ ఆలీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆది నుంచి అంతం వరకు పాల్వంచ ప్రజలను చైతన్యపరుస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవఫశ్యకతను తెలియజేస్తూ 2001 నుంచి టీఆర్ఎస్ ఆవిర్భావంలో కీలకపాత్ర పోషిస్తూ కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా మెలిగిన గొప్ప ఉద్యమనాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, చంద్ర నరసింహారావు, తోట శ్రీనివాస్, కృష్ణారెడ్డి కుమారుడు వెంకటరెడ్డి, అరుణ్‌రెడ్డి, మసూద్, సయ్యద్ రషీద్, బుడగం నాగేశ్వరరావు, సింధూ తపస్వీ పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో అన్ని ఉండేలా సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి

### - విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు చూసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశం




పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

ప్రభుత్వ బాలికల వసతి గృహాల్లో అన్ని రకాల వసతులు సక్రమంగా ఉండేలా, విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. మంగళవారం బొల్లోరిగూడెంలోని ఎస్సీ,ఎస్టీ ప్రభుత్వ బాలికల వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి వసతులను పరిశీలించారు. రెండు వసతి గృహాల్లో కలియ తిరిగి విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలను చూశారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. వసతి గృహం భవనాలు కురుస్తుంటే మరమ్మతులు చేయించాలని, శిధిలావస్తకు చేరిన



భవనాల గురించి తెలియ జేయాలన్నారు. బాలికలు ఏ విషయంలో కూడా ఇబ్బందులకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వార్డెన్లపై ఉందని అన్నారు. ఈ పరిధిలో పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ధాకు నాయక్, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, వార్డెన్లు మహబూబీ, పద్మ పాల్గొన్నారు.

## లలితాపరమేశ్వరి అలంకారంలో అమ్మవారు





*ఎర్రుపాలెం, అక్టోబరు 8, ప్రభాతవార్త:*
తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 11గంటలకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మన్యసూక్త హోమాలు నిర్వహించారు. అమ్మవారు లలితాపరమేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం 300మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, ఆలయ పర్యవేక్షకులు కె.విజయకుమారి పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ఉన్నతాధికారులపై కలెక్టర్ ఆగ్రహం

*బోనకల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త*
ఫైలాన్ నిర్మాణంపై అధికారుల సమన్వయం లేకపోతే ఎలా అని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



మండల పరిధిలోని గోవిందాపురంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంరబ్ 401లో ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఫైలాన్ నిర్మించే ప్రదేశాన్ని తొలుత అధికారులు ఇంటిగ్రేటెడ్ స్థలమంటూ అధికారులు చూపించారు. అక్కడే జిల్లా కలెక్టర్ వివరాలు అడగడంతో జిల్లా ఆర్‌అండ్‌బి ఎస్ఈ హేమలత, ఈఈ తానేశ్వర్, మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అదే సమయంలో మరోచోటకు వెళ్లామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటి వరకు చూసిన స్థలం ఎవరిదని ప్రశ్నించారు. ఇది పట్టా భూమి అని, మరోకొద్ది దూరం ఉందని తహసీల్దార్ సమాధానం చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. 'మీరు వచ్చి మూడు గంటలు అవుతుందని, ఇంత వరకు ఏమి చేశారు' అని ప్రశ్నించారు. సమన్వయం లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ఈ తీరు సరికాదని అధికారులు హెచ్చరించారు. కిలోమీటరు దూరంలో గల ఇంటిగ్రేటెడ్ స్థలానికి వెళ్లి అక్కడ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 11న తెలంగాణ రాష్ట్ర ఉప



ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కా శంకుస్థాపన చేసే కార్యక్రమం వివరాలు, సభ నిర్వహించే స్థలాన్ని ఎస్ఈ, ఏఈలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా విద్యాధికారి ఏటూరి సోమ శేఖర సభకు 500 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. దీంతో కలెక్టర్ సభకు సరిపోయే విధంగా టెంట్లు, నీటివసతి, ఇతరత్రా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎంపిడిఓ వివిఎన్.శాస్త్రి, ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీకాంత్, ఆర్‌బి లక్ష్మణ్, రెవెన్యూ ఆర్‌అండ్‌బి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పలు మండపాల వద్ద పూజలు, అన్నదానాలు



*మధిరరూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:*
మధిర మునిసిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల వద్ద పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. లడక్‌బజార్‌లో శ్రీదేవీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారికి కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్,



నాయకులు దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, ఆదూరి శ్రీనివాస్, కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, షేక్.జహంగీర్, ఆదిమూలం శ్రీనివాసరావు, జింకల కోటేశ్వరరావు, మైలవరపు చక్రీ, గుండెమెడ బాలాజీ, బాహాటం శ్రీనివాసరాజు, సురేష్ పాల్గొన్నారు. అలాగే మధిర పట్టణంలోని 18వ డివిజన్‌లో దుర్గాదేవి మండపం వద్ద మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్‌కుమార్, మొండితోక సుధాకర్, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ, సిద్ధంశెట్టి సందీప్, గుండెమెడ బాలాజీ, బాహాటం శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదానం



*మధిరరూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని ఆత్కూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గార్లపాటి పురుషోత్తంరావు, అరుణల మనువడు మోక్షజ్ఞ శ్రీయన్స్ పేరున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే దుర్గా సాయిశ్రీలక్ష్మీ, సుధీర్‌కుమార్, కపిలవాయి జగన్మోహన్‌రావు, భరణి, మణికంఠ, అనంతరామయ్య, అన్నపూర్ణమ్మ దంపతులు ఈ అన్నదానానికి వితరణ చేశారు.

## స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన దెందుకూరు వాసి

*మధిరరూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని దెందుకూరు గ్రామానికి చెందిన ఆదిమూలం ఆంజనేయులు, రాధ దంపతుల కోడలు మోదుగు జ్యోతి 2024మెగా డీఎస్సీలో 24వ ర్యాంకుతో బయాలజికల్ సైన్స్‌లో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించారు. మోదుగు జ్యోతి భర్త ఆదిమూలం వెంకటేష్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. జ్యోతికి ఉద్యోగం రావడం పట్ల గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు అభినందించారు. మోదుగు జ్యోతి తల్లి కమలమ్మ కూలీనాలి పనులు చేసుకుంటూ తమ కుమార్తెను కష్టపడి చదివించినందుకు ప్రభుత్వం ఉద్యోగం రావడం పట్ల ఆనందంగా ఉందని, జ్యోతికి చదువు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పారుపల్లికి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు పరామర్శ



*బోనకల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త*
మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు పారుపల్లి రాఘవయ్య కుమారులు తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా నాయకులు పారుపల్లి నర్సింహారావును సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మంగళవారం పరామర్శించారు. నర్సింహారావుకు ఇటీవల వెన్నుముకకు శస్త్రచికిత్స జరిగింది. ఇటీవల ఇంటికి వచ్చిన ఆయనను సిపిఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సొసైటీ డైరెక్టర్ కొంగర రామారావు, సిపిఐ శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, వంగాల నరిసింహా, ఏలూరి రమేష్ తదితరులతో కలిసి పరామర్శించారు.

## స్వాతంత్ర్య సమరయోధురాలు సామ్రాజ్యం మృతి



*బోనకల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త*
బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు మందడపు సామ్రాజ్యం (90) మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు సూర్యదేవర పామీదత్‌లు కలిసి ఆమె పార్థీవదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సామ్రాజ్య భర్త మందడపు పుల్లయ్య సిపిఐ నాయకులుగా పని చేశారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సొసైటీ డైరెక్టర్ కొంగర రామారావు, శాఖ కార్యదర్శి, సిపిఐ నాయకులు గుడిద కృష్ణ, వంగాల నర్సింహా, ఏలూరి రమేష్, సిపిఎం నాయకులు మందడపు శ్రీనివాసరావు, పారుపల్లి పూర్ణచందర్‌రావు, మందడపు రామారావు, కాంగ్రెస్ నాయకులు గంగసాని రాఘవరావు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి





క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# జడ్పీ కోఎడ్యుకేషన్ పాఠశాలకు రూ.20లక్షల నిధులు

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :** మణుగూరు మండలంలోని జిల్లా పరిషత్ కోఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలకు రూ.20లక్షల నిధులు మంజూరు చేయించినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. పాఠశాలలో త్రాగునీటి కోసం విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటర్‌ప్లాంటు ఏర్పాటుకు రూ.10లక్షలు అదేవిధంగా పాఠశాలలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, గ్రౌండ్ లెవలింగ్ పనుల నిమిత్తం మరో రూ.10లక్షలు మొత్తం రూ.20లక్షలు మంజూరు వచ్చినట్లు ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రత్యేంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజకీయపార్టీల నాయకులతో తహశీల్దార్ సమావేశం



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :** పినపాక నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ స్టేషన్ల స్థానాలు, పేర్ల మార్పులు చేస్తున్నట్లు మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయపార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పోలింగ్‌స్టేషన్ల తరలింపు, పేర్ల మార్పులపై రాజకీయపార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివ, బీఆర్‌ఎస్‌పార్టీ మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భిక్షపతి, బీజేపీ మణుగూరు పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, బాలరాజు, సీపీఎం నాయకులు సాంబశివరావు, సీనియర్ నాయకులు పీవీచారి, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం పంతులుకు అరుదైన బాధ్యత

**- పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కే.వీ.రమణ**

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం ఏజెన్సీకు చెందిన ఉపాధ్యాయుడికి అరుదైన బాధ్యత వరించింది. వివరాలలోకి వెళితే .. భద్రాచలం ఏజెన్సీలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసి పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడి హోదా నుండి డివిజన్, జిల్లా, రాష్ట్ర హోదాలలో అనేక పదవులను చేపట్టి నేడు తన యూనియన్ తరుపున రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పీఆర్‌టీయూ సంఘం సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర అసోసియేట్ సభ్యులు చెరుకొండ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తన్నీరు శ్రీనివాస్‌లను ఎన్నుకోవడం జరిగింది. గతంలో కే.వీ.రమణ పీఆర్‌టీయూ యూనియన్‌లను వేదికగా చేసుకుని అక్కడి నుంచి అనేక మార్లు ఉపాధ్యాయ హక్కులపై పోరాటం చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యాభోధన చేయడంలోను సఫలీకృతం అయ్యారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆయన చేసిన బోధనతో సైనిక్, నవోదయ, తదితర పాఠశాలలకు ఎంపికయ్యారంటే అతిశయోక్తి కలుగకమానదు. ప్రస్తుతం కే.వీ.రమణ ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్నారు. ఈ తరుణంలో కే.వీ.రమణ సేవలను గుర్తించిన పీఆర్‌టీయూ కార్యవర్గం సముచిత స్థానాన్ని కల్పించాలని సమాలోచనలు జరపగా మంగళవారం ఖమ్మంలో జరిగిన పీఆర్‌టీయూ రాష్ట్ర 35వ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా




ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కే.వీ.రమణ మాట్లాడుతూ .. ఎన్నిక చేసిన పీఆర్‌టీయూ ఖమ్మం ప్రెసిడెంట్ వీ.వీ, ప్రధాన కార్యదర్శి రంగారావు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు రమేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గురుతర బాధ్యతను అప్పగించినటువంటి రాష్ట్ర జిల్లా, మండల బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పీఆర్‌టీయూ సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. దీంతో భద్రాచలం ఏజెన్సీకు చెందిన పలువురు ఉపాధ్యాయులు కే.వీ.రమణకు అభినందనలు తెలిపారు.

# ధనలక్ష్మి దేవి అవతారంలో శ్రీకనకదుర్గ అమ్మవారు





**సారపాక, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్‌లో కొలువైన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఈ నెల 3వ తేదీ నుంచి శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నారు. ఈ తరుణంలో మంగళవారం శ్రీకనకదుర్గమ్మ అమ్మవారు ధనలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 6 గంటలకు మొదలైన సామూహిక కుంకుమ పూజలో మహిళలు భక్తి ప్రపత్తులతో అధికంగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు వెల్ది శివసాయికుమార్‌శర్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. గత ఐదు రోజులుగా జరుగుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రులలో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తూ ప్రతి రోజు సుమారు 500ల మందికి భక్తులకు అన్నదానం చేయడం జరిగిందని, బుధవారం శ్రీసరస్వతి దేవీ అలంకారంలో దర్శనమివ్వనున్నారని తెలియజేశారు. అదేవిధంగా చిన్నారులచే సరస్వతి పూజా కార్యక్రమం, అక్షరాభ్యాసాలు, (మూలనక్షత్రం) గురువారం దుర్గాదేవి అలంకారం (దుర్గాష్టమి)తో పాటు శ్రీలక్ష్మీగణపతి, సరస్వతి దుర్గ హోమములు అమ్మవారికి సారె సమర్పణ, శుక్రవారం శ్రీమహిషాసుర మర్ధిని అలంకారం (మహర్నవమి) శనివారం శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకారం (విజయదశమి)తో పాటు సాయంత్రం 4 గంటలకు శమీ వృక్ష పూజ, సాయంత్రం 6 గంటలకు రావణాసుర వధ, ఆదివారం సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఊరేగింపు (గ్రామసేవ) కనువిందు చేయనుందని, అమ్మవారి ఊరేగింపు అయ్యేరోజు వరకు భక్తులకు అన్నసంతర్పణ జరుగుతుందని అన్నారు. ప్రతి యేటా కంటే ఈ యేటా భవాని మాలధారులు అధికంగా ఉన్నారని, ప్రతి రోజు ఉదయం 4 గంటల నుంచి అమ్మవారి మేల్కొలుపు సేవతో పాటు ప్రత్యేక అభిషేకాలు, భవానీల శరణఘోషతో గోత్ర నామపూజలు, రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక పూజలు, అమ్మవారి పవళింపు సేవలు జరుగుతాయని భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులచే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఐటిడిఏలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలోని మహిళా ఉద్యోగులు ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ సతీమణి మనీషా అన్నారు. ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో మహిళా ఉద్యోగులు, ఐటిడిఏ నివాస గృహ సముదాయంలోని మహిళలు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ కార్యాలయం ఉద్యోగులు, మహిళలు అందరూ పూలతో అందమైన బతుకమ్మలను ఏర్పాటు చేసి సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టత గూర్చి ప్రసంగించారు. అనంతరం అందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఐటిడిఏ మహిళా ఉద్యోగులు మాధవి నివాస గృహం మహిళలు సుధారాణి, మణికుమారి, స్వాతి, చిన్నారి, బాలికలు పాల్గొన్నారు.






ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# మంచికంటి భవన్‌లో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:**
బతుకమ్మ పండుగ అంటే ప్రకృతి పండుగ, ఒక సామాజిక చైతన్య ప్రతీక,ఆడవాళ్ళ అస్తిత్వ రూపం అని మంగళవారం మంచికంటి హాల్‌లో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం, జన విజ్ఞాన వేదిక బోడేపూడి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి బతుకమ్మ ప్రతీక అని పేర్కొంటూ ప్రకృతి, పర్యావరణం వంటి 12 రకాల కారకాల సమ్మేళనం బతుకమ్మ అని పాల్గొన్న వక్తలు బతుకమ్మ విశిష్టతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో అందంగా అలంకరించిన బతుమ్మలు చుట్టూ మహిళలు బతుకమ్మ పాటలు పాడుకుంటూ కోలాట నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆడపిల్లని పుట్టనిద్దాం, ఆడపిల్లని బ్రతకనిద్దాం, ఆడపిల్లకు చదువు చెబుదాం అనే కాన్సెప్ట్‌తో ఒక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాంస్కృతిక కేంద్రం జిల్లా కన్వీనర్ పారపల్లి ఝాన్సీ, విప్లవకుమార్, జన విజ్ఞాన కేంద్రం జిల్లా నాయకులు మోహన్, రామారావు, శివన్నారాయణ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం, మేనేజర్ వై.శ్రీనివాసరావు, వీరభద్రం, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.





# హ్యాట్రిక్ విజయాన్ని అందించిన హర్యానా ప్రజలకు కృతజ్ఞతలు

### నున్నా రవికుమార్

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో భారతీయ జనతా పార్టీ హర్యానాలో విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు ఆసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్ పాల్గొని ఈ సందర్భంగా హర్యానా ప్రజలు మూడోసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇచ్చి డబల్ ఇంజన్ సర్కారు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని నమ్మకంతో నరేంద్రమోడీపై భారతీయ జనతా పార్టీ నమ్మకంతో ఓట్లు వేసిన హర్యాన రాష్ట్ర ప్రజలకు గెలిచినటువంటి ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ విజయం కోసం పార్టీ కార్యకర్తలు అహర్నిశలు శ్రమించి విజయం సాధించిన బారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కూసుమంచి సెంటర్‌లో టపాసులు పేల్చి,స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రవి రాథోడ్, జిల్లా నాయకులు బెల్లం మురళి, దాసరి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, ఎస్.వెంకన్న, బద్దం వెంకట్‌రెడ్డి, గుండా



ఉపేందర్‌రెడ్డి, భద్రయ్య, పిట్టల వేణు, గుండా విజయ్‌పాల్ రెడ్డి, దాసరి దుర్గయ్య, కీర్తి ప్రభాకర్, సిత్తారి శేఖర్, మండల నాయకులు పాల్గొన్నారు.





# విజయనగర్‌కాలనీలో 7వరోజు వేపకాయల బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
నగరంలో 56వ డివిజన్ విజయనగర్‌కాలనీ, శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో 7వరోజు వేపకాయల బతుకమ్మలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు సకినాల పిండిని వేపకాయల్లా తయారు చేసి నూనెలో కాల్చి గౌరమ్మకు నైవేద్యంగా పెట్టి బతుకమ్మలను రకరకాల పువ్వులతో ఏడు వరుసల్లో పేర్చుకొని వచ్చి మహిళలందరూ ఒకే రకమైన చీరలు ధరించి ఆటపాటలతో కోలాటాల నృత్యాలు చేయడం చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రసాద వితరణ, బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బతుమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

# దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాచండీ యాగం

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
నగరంలో 48వ డివిజన్‌లో దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహాచండీ యాగం నిర్వహించారు. ఈ యాగంలో తోట గోవిందమ్మ, రామారావు దంపతులు పోరండ్ల లింగయ్య, సుజాత



దంపతులు, సూరపల్లి సాంబశివరావు శైలజ దంపతులు, ఎలమందల శ్రీనివాసు ప్రసన్న దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా మన ప్రాంతంలో దుర్గాభవాని అమ్మవారి నవరాత్రులు 48వ డివిజన్ కార్పొరేటర్ అత్యంత వైభవంగా జరుగుతున్నాయని డివిజన్‌లో వరదలు వచ్చిన సందర్భంగా డివిజన్‌లో ఉన్న ప్రజలు చాలా బాధపడ్డారని భవిష్యత్తులో అలాంటి వరదలు రాకుండా ప్రజలను దగ్గరుండి కాపాడాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల గిరి, చిట్టిపోలు వీరభద్రం, పిట్టల ప్రసాద్,ఎలమంద శ్రీనివాస్, కుమ్మరి కుంట్ల గిరి తాతం సంపత్ సూరపల్లి శివరామకృష్ణ, వరండ్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులకు ఊర్లకు వెళ్తే సమాచారం ఇవ్వండి



### సీఐ సంజీవరావు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
దసరా సెలవులకు ఊర్లకు వెళ్తే సమాచారం అందించాలని పట్టణ సీఐ సంజీవరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాలనీల్లో చోరీలు తాళాలు వేసిన ఇండ్లలోనే జరుగుతాయని అన్నారు. ఇంటికి తాళాలు వేసి ఊర్లకు వెళుతున్న వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించినట్లయితే పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. దసరా పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. చోరీలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన వంతుగా కృషి చేయనున్నట్లు చెప్పారు. ద్విచక్రవాహనం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి ఆవరణంలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ఇటీవల ద్విచక్రవాహనాలను, ఆటోలను ఇంటి బయట పార్కింగ్ చేసుకుంటున్నారని, దీని కారణంగా అపహరణకు గురవుతున్నాయని తెలియజేశారు. కావున దొంగ చేతికి తాళాలు ఇచ్చిన చందంగా వాహనాల యజమానులు వ్యవహరించకుండా వాహనాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




## శ్రీకనకదుర్గ(మైసమ్మ)కు ఏరియా జీఎం ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఎంఎన్జీ ఓసీ గని నందు శ్రీకనకదుర్గ(మైసమ్మ) అమ్మవారిని ఏరియా జీఎం దుర్గం రామచందర్ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు ఓసీ ఉత్పత్తి, ఉత్పాదకతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఓసీ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసచారి, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఇంజనీరు రమేష్‌బాబు, ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ పిబి.అవినాష్, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ క్లీనర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :



ఓ ప్రైవేటు పాఠశాల బస్ క్లీనర్‌గా పనిచేస్తున్న మిడిదొడ్డ దుర్గయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో మణుగూరు స్కూల్ బస్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.8వేలను ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. డ్రైవర్లు దేవరవు రమేష్, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిని నమ్ముకున్న భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

**- సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :



మణుగూరు మండలంలో సింగరేణి సంస్థ ఉపరితల గనుల విస్తరణలో తమ భూములను కోల్పోయి ఉపాధి కోసం ఎదురు చూస్తున్న భూ నిర్వాసితులకు ప్రైవేటు సెక్యూరిటీ గార్డు ఉద్యోగాల్లో అవకాశం కల్పించి న్యాయం చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా చట్టవ్యతిరేకంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడేందుకు మహిళా ఉద్యోగులకు పనివేళల్లో మార్పు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 8 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళా ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా వారి పనివేళల్లో మార్పు చేసి వెసులుబాటు కల్పించాలని కోరుతూ టీబీజీకేఎస్ ఏరియా బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. టీబీజీకేఎస్ నాయకులు బంగారి పవన్‌కుమార్, మస్తాన్, మునిగెల నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

అశ్వాపురం,అక్టోబర్08,ప్రభాతవార్త.



మండలంలోని మల్లెలమడుగు పంచాయతీ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని పాండవుల గద్దెల దగ్గర మహిళలు చిన్నారులు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూలపండుగ గురువారం అటుకుల బతుకమ్మ,శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మ,శనివారం నానె బియ్యం బతుకమ్మ,ఆదివారం అట్ల బతుకమ్మ,సోమవారం అలిగిన బతుకమ్మ అవతారాలతో గౌరమ్మకు మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు.మంగళవారం వేపకాయల బతుకమ్మ,బుధవారం వెన్నముద్దల బతుకమ్మకు పూజలు నిర్వహించి గురువారం అత్యంత వైభవంగా గ్రామంలోని మహిళలందరితో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.తొమ్మిది రకాల అవతారాలతో గౌరమ్మ నిత్యం పూజింపబడుతోంది.ఎస్సీ కాలనీలో వారంరోజులుగా పండుగ వాతావరణం నెలకొనడంతో గ్రామస్తులు,కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పథకాలు అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బచ్చన్నపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త :

తెలంగాణలో పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని టీఆర్ఎస్ మండలపార్టీ కోఆర్డినేటర్ ఫిరోజ్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ కానుకగా బతుకమ్మ చీరలు ప్రతీ ఇంటి ఆడబిడ్డకు పంపిణీ చేసేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు కూడా బతుకమ్మ చీరల ఊసేలేదని అన్నారు. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకురూ.2500 ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచినా ఇంతవరకు ఆ పథకం అమలే లేదన్నారు. పెళ్లి అయిన మహిళలకు లక్షరూపాయలతోపాటు బంగారం ఇస్తానని మాయమాటలు చెప్పి మోసం చేశారని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు 2లక్షల రుణమాఫీ ఎవరికి కూడా కాలేదు. రైతుభరోసా కాదుకదా ఇప్పటివరకు రైతుబంధుకూడా వేయలేదని దుయ్యబట్టారు. అలాగే 33కోట్రీలు పెట్టి రైతు రుణమాఫీ రైతుబంధు ఎగ్గొట్టాలి అని ప్రభుత్వం ఆలోచిస్తూ దాని, ఎట్టిపరిస్థితుల్లో ప్రతీ రైతుకు రుణమాఫీ జరిగే వరకు ప్రతీ రైతు అకౌంట్ రైతుబంధు జమ అయ్యేవరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున మా పోరాటాలు ఉంటాయని తెలియచేశారు. డైవర్ట్ రాజకీయాలు మాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పథకాలు అమలు చేసేవిధంగా ప్రభుత్వం పనిచేయాలని సూచించారు.

## నాటుసారా తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**నాటుసారా తయారీ, రవాణా, అమ్మకం చట్టరీత్యా నేరం**

**ఎక్సైజ్ సిఐ రాజిరెడ్డి**

పినపాక, అక్టోబర్ 08, ప్రభాతవార్త

నిషేధిత నాటుసారా తయారీ, రవాణా మరియు సరుకు అమ్మకాలు నిషేధితమని, ఆ వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని మణుగూరు ఎక్సైజ్ సిఐ రాజిరెడ్డి హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో మండల పరిధిలోని కలవల నాగారానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై నాటుసారా తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 9 లీటర్ల నాటుసారా, డిస్కవరీ ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోతిరెడ్డిపల్లిలో నిర్వహించిన దాడుల్లో ఒక మహిళ నుంచి 2 లీటర్ల సారాను గుర్తించి స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిషేధిత సారా తయారీ, అమ్మకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సిబ్బంది ప్రసన్నకుమార్, ఆలీ, కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయలక్ష్మి అలంకారంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు మంగళవారం విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనేకమంది మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పట్టుబడ్డ గుడుంబా

**-15 లీటర్ల గుడుంబా స్వాధీనం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గుడుంబా తయారీ అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ ప్రతి నెల పదుల సంఖ్యలో గుడుంబాల తయారీ సామాగ్రి, పానకం, డ్రంబులు ధ్వంసం చేస్తూ పలు ద్విచక్రవాహనాలను పట్టుకుంటూ రావడం సర్వసాధారణం. కానీ మంగళవారం మధ్యాహ్నం భద్రాచలం ఆబ్కారీ శాఖ సీఐ రహీమున్నీసాబేగం ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గోదావరి సమీపంలో మెరుపుదాడులు చేసిన వారి సిబ్బందికి ద్విచక్రవాహనంపై 15 లీటర్ల గుడుంబాతో ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. ఆ వ్యక్తిని భద్రాచలం స్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఎస్సై అల్లూరి సీతారామరాజు, సిబ్బంది, బాబు, వీరబాబు, కిరణ్, వెంకట్‌లు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు .. అండగా ఉంటాం ..

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన ఉండేటి యశోద మంగళవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ వారి నివాసానికి వెళ్ళి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి అండగా ఉంటాం.. అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సత్తుపల్లిలో పట్టపగలు భారీ చోరీ

## రూ.28.60లక్షల విలువైన బంగారం, వెండి, నగదు దోచుకెళ్లిన దొంగలు

## ఇంటిని పరిశీలించిన ఏసిపి, సిఐలు

**సత్తుపల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**
నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో పట్టపగలు ఇంట్లో ఎవరు లేని సమయంలో తలుపులు పగలగొట్టి దొంగలు భారీ చోరికి పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పట్టణంలోని గాంధీనగర్ 4వ నెంబర్ వీధిలో నివాసముంటూ ఆర్అండ్బి శాఖలో విధులు నిర్వహిస్తున్న ఎండి గులామ్ పహీముద్దీన్ మంగళవారం ఉదయం ఖమ్మం పనిమీద వెళ్లడం జరిగింది.ఇదే అదనుగా భావించి దొంగలు ఇంటికి వెసిన తాళాలు పగలగొట్టి లోనకు వెళ్లి బీరువాను తెరిసి అందులో ఉన్న బట్టలన్నీ చిందర వందర చేసి బంగారం, వెండి, నగదు దోచు కెళ్లారు.గులామ్ పహీముద్దీన్ ఖమ్మం నుంచి మంగళవారం సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూసే సరికి తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్నటువంటి 40తులాలు బంగారం,40తులాలు వెండి, 30వేల నగదు మొత్తం దాదాపు 28.60లక్షల రూపాయలు విలువైన సొత్తు దొంగలు దోచుకెళ్లారని బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, పట్టణ సిఐ కిరణ్లతో కలిసి హుటాహుటిన జరిగిన సంఘటన ప్రదేశానికి వెళ్లి చోరి జరిగిన ఇంటిని పరిశీలించారు. అనంతరం ఖమ్మం నుంచి క్లూస్టీం బృందంతో చోరికి గురైన ఇంటి పరిశీలించినట్లు సమాచారం.అనంతరం చోరి జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాంరెడ్డి గోపాల్రెడ్డి

**కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవెండ్ల సీతయ్య మృతదేహంపై టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్రెడ్డి పూలమాల వేసి మంగళవారం నివాళ్లు అర్పించారు.సీతయ్య మృతి తీరని లోటు అన్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ నాయకులు దేవెండ్ల రామకృష్ణ,చల్ల శ్రీరాములు,దేవెండ్ల నాగేశ్వరావు,గుంజి వెంకటేశ్వర్లు,దేవెండ్ల సీతారాములు,మేకల అశోక్,శిరిపురపు రవి,కనకపూడి వీరస్వామి,తమ్మిశెట్టి సంపత్కుమార్,బత్తుల మల్లయ్య,దేవెండ్ల కొండ,చల్ల లక్ష్మయ్య,గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట అంజనీయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సత్తుపల్లి అక్టోబర్,8,ప్రభాతవార్త ;**



సత్తుపల్లి పట్టణంలోని ఎన్టిఆర్ నగర్ సమీపంలో వేం చేసియున్న శ్రీ మెట్ట అంజనీయ స్వామి ఆలయంలో ఆలయ కమిటి అధ్యక్షులు మల్లురు అంకంరాజు అధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమానికి గోగులముడి వెంకట దినేష్ రెడ్డి నవ్య,అధిక్ రెడ్డి మరియు ఎం.రాజ్ కుమార్,కవిత, తనుష్,యశ్వంత్,కె.రోహిణిలు మహా అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక చేయుతను అందించారు.కమిటి అధ్యక్షులు మల్లురి అంకంరాజు మరియ కమిటి సభ్యలు సత్తుపల్లి మరియు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలు కుండా సౌకర్యలు కల్పించారు.

# సిఎం రేవంత్రెడ్డి తీరుపై నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపండి



**ముదిగొండ అక్టోబర్ 08, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన ముదిగొండలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో పాడిశాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన మంగళవారం జరిగిన అత్యవసర సమావేశానికి మండల ఇన్చార్జ్ నూకల నాగేశ్వరరావు మాదిగ, కో-ఇన్చార్జ్ లంజపల్లి భద్రం మాదిగలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వర్గీకరణ లేకుండా డీఎస్సీ ఫలితాలను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తీరును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రేపు బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు జడ్పీసెంటర్ అంబేద్కర్ విగ్రహం నుండి ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఎత్తున నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాదిగలు , ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, యువత, మహిళలు, విద్యావంతులు, డీఎస్సీ అభ్యర్థులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఎంఎస్పీ సీనియర్ నాయకులు కట్టకూరు సురేష్ మాదిగ, ఇరుకు రమేష్ మాదిగ, బొడ్డు అనిల్ మాదిగ, గుర్రం సంగయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాదం వితరణ మహద్భాగ్యం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
దసరా నావరాత్రుల ఉత్సవాల్లో బాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం వల్ల అమ్మవారి ఆశీస్సులు తప్పకుండా ఉంటాయని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో అమ్మవారిని పూజించాలని 19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న అన్నారు. సోమవారం పట్టణంలోని 20వ వార్డు మహీవీర యూత్ హనుమాన్ కాలనీ శ్రీ దుర్గా మాత వనరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో బాగంగా అమ్మవారి అన్నప్రసాద కార్యక్రమానికి క్వింటా బియ్యాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూజల అనంతరం భక్తులకు అమ్మవారి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి యూత్ కమిటీ సభ్యులు మైదం శ్రవణ్, సింగం వీరన్న, శ్రీధర్, విజయ్, సునీత, పసుల రామన్న, రమేశ్, జయప్రకాశ్, సన్నీ, సాగర్, యాదమ్మ, రాములమ్మ, పద్మ, శేఖర్, రవితేజ, శివ, శశికాంత్ పాల్గొన్నారు.

# నేడు పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు - పోలీస్ కమీషనర్ సునీల్ దత్

**క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 08, ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో బుధవారం బతుకమ్మ వేడుకలు జరుగుతాయని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్దత్ తెలిపారు. పోలీస్ ఫ్యామిలీలు ఉమ్మడిగా సాయంత్రం ఐదు గంటలకు వేడుకలు నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగే వేడుకలకు మహిళా పోలీస్ సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్, పోలీసు కుటుంబాలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
ఇల్లెందు ఏరియాలో సేవామితి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. సోమవారం ఇల్లెందు సింగరేణి పాఠశాల క్రీడామైదానంలో సేవా సమితి అధ్యక్షురాలు జిమ్మిఆనంద్, సేవా సమితి సభ్యులందరూ కలిసి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకొచ్చి బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. సేవా సమితి అధ్యక్షురాలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింభంగా జరుపుకుంటున్నామన్నారు. తీరొక్క రంగుల పూలతో ఎంతో భక్తి శ్రద్దలతో బతుకమ్మలను పూర్చుకుంటూ ఆడపడుచులంతా ఎంతో సంతోషంగా గడుపుతారని అన్నారు. తొమ్మిది రోజులపాటు ఆడపడుచులందరూ ఎంతో ఇష్టంగా అన్ని బాధలను మరిచిపోయి ఎంతో భావాత్మకమైన పాటలను పాడుతూ తన్మయత్వం పొందుతారని అన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలతోనే ఉందన్నారు. సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో 10వ తేదీన సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సేవా సమితి సభ్యులు, ఉద్యోగుల కుటుంబాలు, మహిళలు, మరియు కుటుంబ సభ్యులు అధిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మోహన్రావు, సేవా జాయింట్ సెక్రటరీ సులక్షణ, సినియర్ పర్సనల్ అధికారి కె.సాయి స్వరూప్, సేవా సమితి సభ్యులు సాంబయ్య, కిషోర్ పాల్గొన్నారు.

# రీజినల్ స్థాయి సాంస్కృతిక పోటీలు ప్రారంభం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
వర్క్పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి సాంస్కృతిక పోటీలను ఏరియా జీఎం జాన్.ఆనంద్ ప్రారంభించారు. ప్రతి మినిషిలో ఓ కళ ఉంటుందని ఆ కళను గుర్తించి దానిలో రాణించేందుకు ప్రయత్నిస్తే కచ్చితంగా విజయం



సాధిస్తారని అన్నారు. అంతే కాకుండా బండరాయిని సైతం కరిగించే శక్తి ఒక్క పాటకు మాత్రమే ఉంటుందని అన్నారు. సంగీతం మానసిక స్థితిని మెరుగు పరుస్తుందని అన్నారు. ప్రతి రోజు ఉదయం లేవగానే ఉత్తేజంగా ఉండటం కోసం మంచి పాటలను వినడం జరుగుతుందని అన్నారు. ప్రతి మనిషి నిత్యం చేసే పనులతో ఒత్తిడికి, ఆందోళనకు గురిచేస్తాయని అటువంటి సమయంలో సంగీతంను వింటే ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు. సింగరేణి ఉద్యోగులు వారికున్న కళలో రాణించాలని ఇల్లెందు ఏరియాను సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలలో రాణించి ఇల్లెందు ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు, పర్సనల్ డీజీఎం జీవి.మోహన్రావు, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం తరుపున అన్వర్, క్రీడల సమన్వయకర్త సాయి స్వరూప్, క్రీడల సమన్వయకర్త రమేశ్సింగ్, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## మహిళా శక్తి రుణాల కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె
## స్వయం సహాయక బృందాలకు 5.78 లక్షల చెక్కుల పంపిణీ

<ins>దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,8,ప్రభాతవార్త</ins>

; మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు.మంగళవారం మహిళా శక్తి రుణాల పంపిణి కార్యక్రమం టి డబ్ల్యూ ఆర్ ఎస్ ఆవరణలో నిర్వహించారు. ప్రభుత్వం,బ్యాంక్ లింకేజ్ ద్వారా స్వయం సహాయక బృందాలకు మంజూరు చేసిన నిధుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.మండలంలోని 57 గ్రామాలలో 1,333,స్వయం సహాయక బృందాలు పాడి పరిశ్రమ,మీసేవ సెంటర్లు,మహిళలకు కుట్టు మిషన్లు,పెరటి కోళ్ళ పెంపకం,మైక్రో ఎంటర్ ప్రైజెస్,చేపల పెంపకం,ఫుడ్‌కోర్ట్,అమ్మ ఆదర్శపాఠశాలలు,మొదలగు యూనిట్లకు మంజూరైన 5.78 లక్షల రూపాయల చేక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పంపిణి చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు మహిళలకు విజయదశమి శుభాకాంక్షాలు తెలియ చేశారు.మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు.మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘూలకు సొంతంగా వ్యాపారాలు నిర్వహించుకుని ప్రతి మహిళ అర్ధికంగా బలోపేతం కావలనే ఉద్దేశ్యంతో బ్యాంక్ లింకేజ్ ద్వారా మండలనికి 30 కోట్లు మంజూరు చేసిందని, ప్రతి గ్రూపుకు 20 లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తుందన్నారు.గ్రూపులోని ప్రతి ఒక్కరు సమిష్ఠిగా పనిచేసి అర్ధికంగా బలపడాలని,వచ్చే సొమ్ముని తిరిగి బ్యాంకులకు చెల్లించడం ద్వారా తిరిగి బ్యాంకులు ఎక్కువ మొత్తంలో రుణాలను ఇస్తుందన్నారు.ప్రతి ఒక్కరు సక్రమంగా నిధులను సద్వినియోగించుకుని మంచి గుర్తింపు తెచ్చుకుంటే తన నిధులనుంచి అదనంగా స్వయం సహాయక బృందాల అభివృద్ధికి కోటి రూపాయలు అందిస్తానని అన్నారు.మీరుచేసే చేపల పెంపకం,కుట్టుమిషన్లు,ఫుడ్‌కోర్ట్,పెరటి కోళ్ళ పెంపకం,పాల ఉత్పత్తి వంటి వాటిని మార్కెటింగ్ ఎలా చేయాలని అలోచించ వద్దని వాటి బాత్యతను తను తీసుకుంటానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆధికారులు,కాంగ్రెస్ నాయకులు పర్వతనేని ప్రసాద్,పగడాల రాంబాబు,సాయిల పర్సీ,రొయ్యల కుమార్,స్వయం సహాయక బృందాలు పాల్గొన్నారు.






# వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**వివిధ రూపాలలో దర్శనమిచ్చిన అమ్మవార్లు**

**బతుకమ్మ ఆట పాటలు**

<ins>దమ్మపేట, అక్టోబర్ 08 ప్రభాతవార్త:</ins>

దమ్మపేట మండల వ్యాప్తంగా భక్తిప్రపక్తులతో శ్రీ దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మండల కేంద్రం దమ్మపేటలో గాంధీబొమ్మసెంటర్, అర్బన్ కాలనీ, ప్రధాన సెంటర్ తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని ముష్టిబండ, మొద్దులగూడెం, అంకంపాలెం, పట్వారిగూడెం, గండుగులపల్లి తదితర గ్రామాలలో భక్తులు ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి అమ్మవార్లను ప్రతిష్ఠించారు. కాగా 6రోజైన మంగళవారం భక్తులకు అమ్మవార్లు పలు రూపాలలో దర్శనమిచ్చారు. కాగా మండపాల వద్ద అమ్మవార్లకు సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రపారాయణాలు, నీరాజన మంత్రపుష్పములు తదితర పూజా కార్యక్రమాలను పురోహితుల వేద మంత్రోక్షారణల మధ్య నిర్వహించారు. పలు మండపాల వద్ద భవాని మాల ధారలు ధరించారు. అమ్మవార్లకు ప్రతీ రోజు పలు రకాల నైవేద్యాలు అమ్మవారికి ప్రసాదంగా సమర్పించి తీసుకున్నారు.









బతుకమ్మ ఆట పాటలు:

మహిళలు, యువత ఎంతో చక్కగా బతుకమ్మలను తంగేడు, చామంతి, బంతి, గులాబి తదితర రంగు రంగు పూజలతో గడ్డిపూలతో తయారు చేసుకొని తీసుకువచ్చి తెలంగాణ జానపద పాటలకు, బతుకమ్మ పాటలకు ఆడి పాడి సందడి చేశారు. పెద్దవాళ్ళే కాకుండా చిన్నపిల్లలు, యువతులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు నిత్యాలు చేశారు. ఆకర్షణీయమైన బతుకమ్మలు తీసుకువచ్చిన వారికి నిర్వాహకులు పలుచోట్ల ప్రధమ, ద్వితియ, తృతీయ బహుమతులు అందజేశారు. అనంతరం వాటిని సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం దమ్మపేట మండలంలో దేవి నవరాత్రి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని జారెగుంపులో విజయ దశమ సందర్భంగా ఏర్పాటు చేసిన మండపంలో నగదుతో అలంకరించిన అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దారా మల్లిఖార్జునరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## సందడిగా బతుకమ్మ వేడుకలు

<ins>అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:</ins>

దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం పలు మండపాల వద్ద బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంతో పాటు రామాలయం, కోనేటిబజార్, మద్దిరావమ్మగుడి సెంటర్, వాల్మీకి సెంటర్, నందమూరి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, సాయిబాబ ఆలయా వద్ద ఏర్పాటు చేసిన మండపాల వద్ద మహిళలతో పలు రకాల ఆకర్షణీయమైన బతుకమ్మలతో అలరించారు. బతుకమ్మలను నెత్తిన పెట్టుకొని వచ్చి మండపం వద్ద ఆడిపాడారు. అనంతరం వాటిని చెరువుల్లో నిమజ్జనం చేశారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డా శేషగిరిరావు మృతి

<ins>దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,8,ప్రభాతవార్త</ins>

;మండల పరిధిలోని నాయుడుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమవారం అకస్మాత్తుగా గుండె పోటు రావటంతో మెరగైన వైద్యాంకోసం హైదరాబాద్ తరలించారు. మంగళవారం అరోగ్యం మరింత క్షిణించటంతో హైదరాబాద్ అసుపత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచారు.ఆయన మృతికి పలువురు సంతాపం తెలియచేశారు.



## ఉత్తమ సేవారత్న అవార్డు గ్రహీతను అభినందించిన ఎమ్మెల్యే జారె



<ins>దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,8,ప్రభాతవార్త</ins>

;సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఇంటర్నేషనల్ యూనివర్శిటి అధ్వర్యంలో సేవారత్న అవార్డును ఇటివల ఆంధ్రప్రదేశ్ లోని అరకు టూరిజం హాల్లో జరిగిన కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన ముళ్లపూడి వెంకటేశ్వరావు అందుకున్నారు.ఈ సందర్బంగా అశ్వారావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి లోని క్యాంప్ కార్యలయంలో ముళ్లపూడిని శాలువతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మాంగళ్య గౌరి దేవి అవతారంలో అమ్మవారు

<ins>అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:</ins>



స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్ల పంచాయతన క్షేత్రంలో 49వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కాగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు భక్తులకు 6వ రోజైన మంగళవారం శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, పారాయణాలు జరిపారు. సాయంత్రం చక్ర నవ అర్చన కార్యక్రమాన్ని వేదమంత్రోక్షారణల మధ్య జరపగా పలువురు భక్తులు తిలకించారు. సాయంత్రం 108 మంది సుమంగళి స్త్రీలచే హారతుల కార్యక్రమం జరిపారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మివ్వడం జరిగింది.

# అసెంబ్లీలో బతుకమ్మ అడిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి అక్టోబర్,8,ప్రభాతవార్త ;**

దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ అవరణలో మహిళ ఉద్యోగుణులతో మంగళవారం బతుకమ్మ అడిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి.అసెంబ్లీలోని మహిళ ఉద్యోగుణులు బతుకమ్మలను అవారణలో పెర్చగా ఉద్యోగుణులతో పాటు అలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి అనిత తో పాటు ఎమ్మెల్యే రాగమయి దయనంద్‌లు వివిధ రకాల పాటలతో బతుకమ్మ వేడుకలతో సందడి చేశారు.అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లో పాలకుర్తి ఎమ్మెల్యే అత్త మామిడాల రుస్సీ రెడ్డిని కలుసుకుని అమె అరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయనంద్ అడిగి తెలుసుకున్నారు.



## ఫైబాల్ పోటీల్లో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ

**కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



తెలంగాణ ఫైబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఫైబాల్ క్రీడల్లో కేసముద్రం శ్రీవివేకవర్ధిని పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు పక్షాన తమ పాఠశాల విద్యార్థులు జి ఆదర్శ్, పి అయ్యప్ప, ఎస్ యశ్వంత్, ఎం అజయ్‌లు పాల్గొని జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారని, బాలికల జట్టుకు తమ పాఠశాల విద్యార్థిని జి మంజుల సారథ్యం వహించడమే కాకుండా విద్యార్థినులు జి ఐశ్వర్య, వి సింధు, జె రాజేశ్వరిలు పాల్గొని జాతీయ స్థాయిలో తృతీయ స్థానం సాధించారని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలుగా వచ్చిన విద్యార్థులతో పాటు పిఇటి డెక్క లక్ష్మీనారాయణలను కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్ పాల్గొన్నారు.

## బాల్యమిత్రుల సమ్మేళన జ్ఞాపికల పంపిణి

**కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



కేసముద్రం హైస్కూల్‌లో 1997-98 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి విద్యనభ్యసించిన బాల్యమిత్రుల బృందానికి స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్యగౌడ్ జ్ఞాపికలను అందజేసారు. ఈమేరకు మంగళవారం కేసముద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పంపిణి చేపట్టారు. నాలుగు మాసాల క్రితం ఈ బ్యాచ్‌కి చెందిన మిత్రులు తాము చదువుకున్న పాఠశాల వేదికగా అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆ సందర్భంగా మిత్రులందరూ కలిసి దిగిన ఫోటోలకు తన స్వంత ఖర్చుతో ప్రింట్లు వేయించి ఫ్రేమ్స్ కట్టించిన వాటిని 131 మందికి సమ్మిగౌడ్ పంపిణి చేసారు. ప్రతి మిత్రుడి ఇంటిలో ఈ ఫోటో చిన్ననాటి జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ఈ అవకాశం తనకు కల్పించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సమ్మయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాస్‌మేట్స్ కమిటీ ప్రతినిధులు శాగంటి రాములు, వెంకట్ కన్నా, గొట్టం లక్ష్మణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి

**కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యాకాండలను అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల డిమాండ్ చేసారు. కేసముద్రంలోని హరిహర గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన ఐద్వా మండల మహాసభలో ప్రమీల పాల్గొని మాట్లాడారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి 11 సంవత్సరాలు కావస్తున్నా మోడీ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. అనంతరం ఐద్వా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పొన్నాల జ్యోతి, అల్లుగొండ సావిత్రలను, కమిటీ సభ్యులుగా మేకల నాగమణి, మేకల లక్ష్మి, చిక్కుడు కవిత, జాన్నాటిజ్యోతి, మేకల సాలమ్మ, కవితలను ఏకగ్రీవంగా ఎన్నిక చేసారు. మహాసభ ఆరంభానికి ముందు సావిత్ర ఐద్వా జెండాను ఎగురవేసారు.

# అంతర్జాతీయ కబడ్డీకి అర్పనపల్లి యువకుడు

**కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ షాహిద్ అనే యువకుడు అంతర్జాతీయ కబడ్డి క్రీడలకు ఎంపికయ్యాడు. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ జానీ కుమారుడైన షాహిద్ ఇటీవల న్యూఢిల్లీలోని రాజీవ్‌గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ కబడ్డీ క్రీడల్లో తన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం సాధి ంచాడు. దీంతో షాహిద్ అం తర్జాతీయ కబడ్డీ క్రీడలకు ఎంపికైె నట్లు కోచ్ గంధసిరి యాకాంబం తెలిపారు. వచ్చే నెలలో జరగనున్న ఏసియన్ కబడ్డి క్రీడా పోటీల్లో భారతదేశం జట్టు నుండి షాహిద్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగారు పతక విజేత షాహిద్ మాట్లాడుతూ అంతర్జాతీయ కబడ్డీ క్రీడకు ఎంపిక కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పిస్తే తన ప్రతిభను మరింత ప్రదర్శించి భారతదేశానికి పేరు తెస్తానని అన్నారు.

## మండల కార్యాలయంలో బతుకమ్మ వేడుక

**గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

గూడూరు మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణం మంగళవారం బతుకమ్మ వేడుకకు వేదికగా మారింది. కార్యాలయంలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులతో పాటు పంచాయతి కార్యదర్శులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేసారు. తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలను మధ్యలో పెట్టి డిజె ద్వారా ప్లే చేసిన బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు.

ఈ వేడుకల్లో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు కూడా పాల్గొని బతుకమ్మ నృత్యాలు చేసారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## పోలీస్ డ్యూటీ మీట్‌లో 13 మంది జిల్లా పోలీసులకు పతకాలు



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:**

పోలీస్‌శాఖ నిర్వహించిన జోనల్ డ్యూటీ మీట్‌లో జిల్లాకు చెందిన 13 మంది పోలీసు అధికారులు, సిబ్బంది బంగారు, రజిత, కాంస్య పతకాలను సాధించారు. వరంగల్‌లో జరిగిన జోనల్ మీట్ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ముగ్గురు ఎస్సైలు, పోలీస్ పీఆర్‌వోలతో పాటు మరో ఆరుగురు సిబ్బందికి ఈ పథకాలు వచ్చాయి. ఈ మీట్‌లో సైంటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్, కంప్యూటర్ అవేర్నెస్, పోలీస్ ఫోటోగ్రఫీ, పోలీస్ వీడియోగ్రఫీ, యాంటీ సబోటేజ్ చెక్ కాంపిటేషన్, డాగ్ స్క్వాడ్ కాంపిటేషన్ విభాగాల్లో పుటీలు జరిగాయి. జిల్లా నుంచి సైంటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ విభాగంలో అశ్వారావుపేట సీఐ తాటిపాముల కరుణాకర్ రెండు బంగారు పతకాలతో పాటు కాంస్య పతకం, వెండి పతకాన్ని సాదించారు. వన్‌టౌన్ సీఐ కరుణాకర్ ఒక బంగారు, ఒక కాంస్య పతకాలను సాధించగా, టూటౌన్ సీఐ రమేష్ ఒక వెండి పతకం, రెండు కాంస్య పతకాలు సాధించారు. చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న రెండు వెండి పతకాలు, ఇల్లెందు ఎస్సై నాగుల్ మీరాఖాన్ ఒక కాంస్య పతకాన్ని సాధించారు. అదే విధంగా కంప్యూటర్ ఆవేర్నెస్ ప్రోగ్రామింగ్ ఎబిలిటీ విభాగంలో జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ బంగారు పతకాన్ని సాధించారు. ఇక పోలీస్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ విభాగాల్లో జిల్లా పోలీసు పీఆర్‌వో దాములూరి శ్రీనివాస్ రెండు వెండి పతకాలు సాధించారు. వీడియోగ్రఫీ విభాగంలో కానిస్టేబుల్ నరేందర్ కాంస్య పతకం, సైంటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్విస్టిగేషన్ విభాగంలో కానిస్టేబుల్ ప్రశాంత్ రజిత పతకం, డాగ్ స్క్వాడ్‌లో ఒక బంగారు, రెండు రజిత పతకాలు సాధించారు.

## రామానుజవరం మాజీ సర్పంచ్‌కు పితృవియోగం

**తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డికి పితృవియోగం కలిగింది. కోటారెడ్డి తండ్రి శీలం నాగిరెడ్డి (80) గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుఝామున తుదిశ్వాస విడిచారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా నాగిరెడ్డి మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. నాగిరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పలువురు నాయకులు నాగిరెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## తల్లాడ రింగ్ రోడ్డు సుందరీకరణ పనుల పరిశీలన

**తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త**



తల్లాడ రింగ్ రోడ్డులో జరుగుతున్న పనులను ఎంపిడిఓ యం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ కార్యదర్శి కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. గత వారం రోజుల నుండి రింగ్ రోడ్డు సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, హరీష్ రెడ్డి, ఐనాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి అలంకరణతో అమ్మవారు దర్శనం



*కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

దసరాను పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో గల శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం అమ్మవారికి శ్రీ మహాలక్ష్మి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురం బ్రహ్మయ్య దంపతులు, బుర్రి లక్ష్మయ్య దంపతులు పీటల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అర్చకులు సురేష్శర్మ, కమిటి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాత్రి మహిళలు, యువతులు అధిక సంఖ్యలో కోలాట నృత్యాలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం

*తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త*



తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. గత ఆరు రోజుల నుండి పూజా కా ం ్య (క ్ వ ా ల ం ని ్వ వి ా స ్తు న్నట్లు నిర్వాహకులు లగడపాటి నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమోలు సర్వేశ్వరరావు, పసుమర్తి కృష్ణారావు, నంబూరి కనకదుర్గా ప్రసాద్, నంబూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా ఎన్నికల ఫలితాల పట్ల బిజేపి సంబరాలు



*తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

హర్యానా ఎన్నికల ఫలితాలలో బిజేపి విజయం సాధించటం పట్ల మంగళవారం తల్లాడ మండల బిజేపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన మంగళవారం తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగులు, గాద కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, రాయల రమేష్, పెరిక కిరణ్, వాడవల్లి నాగేశ్వరరావు, వెల్లంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


## వెంకటేశ్వరరెడ్డి మరణం బాధాకరం



*తల్లాడ, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

ముద్దునూరు రంగాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రమల వెంకటేశ్వ రరెడ్డి మరణం బాధాకరం అని, మంచి ఆప్తుని కోల్పో యామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎర్రమల వెంకటేశ్వరరెడ్డి కుటుంబాన్ని సందర్శించి, వెంకటేశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహారావు, నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కేశవరెడ్డి, రవి ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటి అయ్యేనా...? - సందేహంలో కల్లూరు ప్రజలు..



*కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

75 సంవత్సరాల చరిత్ర గల కల్లూరుకు మున్సిపాలిటి అర్హత కోల్పోయేలా బీఆర్ఎస్ నాయకులు అన్యాయం చేశారని ఆ రోజు విమర్శించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ కల్లూరును మున్సిపాలిటిగా ప్రకటించకపోవడంతో కల్లూరు ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. కల్లూరు పంచాయితీ జనాభా 53,000, కల్లూరు గ్రామ పంచాయితీ ఓటర్లు 24,500, సుమారు గ్రామ పంచాయితీని మున్సిపాలిటిగా చేర్చాలని కల్లూరు ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో ఎన్నో మున్సిపాలిటిగా ప్రకటించినప్పటికి, అందులో కల్లూరు పేరులేకపోవడం కల్లూరు ప్రజలకు నిరాశను మిగిల్చింది. స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో, కల్లూరు గ్రామపంచాయితీ గానే మిగిలిపోయింది. దీనిపై కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు, కల్లూరు గ్రామపంచాయితీని మున్సిపాలిటిగా ప్రకటించాలని గతంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించారు. తరువాత జరిగే ఎన్నికలు మున్సిపాలిటికి జరుగుతాయని మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎన్నో సార్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌లు లేరు, స్పెషలాఫీసర్లు పట్టించుకోరు, గ్రామ సెక్రటరికి నిధుల్లేవు. కొన్ని గ్రామపంచాయితీలు బ్లీచింగ్ కూడా చల్లలేని స్థితిలో ఉన్నాయి. ఇది ఇలా ఉండగా గ్రామ పంచాయితీ సెక్రటరి బదిలీలు జరగటం, వచ్చిన సెక్రటరీలకు పంచాయితీపై అవగాహన లేకపోవడం, సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలటం వలన ప్రతి ఇంటిలో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో డబ్బు లేకపోవడం, ఋతుపవనాలు అనుకూలించకపోవడంతో, ప్రజలు రోగాలకు పాల్పడటం మానవ జీవన వాళికి ఎంతో ఇబ్బందికి గురిచేస్తుంది. ఇప్పటికైనా కల్లూరును మున్సిపాలిటిగా చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన మండల యువకుడు



*పెనుబల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వర్దిబోయిన యశ్వంత్‌కుమార్ యాదవ్ అండర్-20 క్రికెట్ పోటీల్లో జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా, తిరువూరు యాదవ సంఘ హైపవర్ కమిటి చైర్మన్ మచ్చా శ్రీనివాస్, అధ్యక్షులు యరదేశి రామారావు యాదవ్‌లు యశ్వంత్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే యశ్వంత్‌కు ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ. 5,116/-లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మచ్చా శ్రీనివాస్, రామారావులు మాట్లాడుతూ యశ్వంత్ జాతీయ స్థాయి క్రికెట్ ఆటలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికులకు గాయాలు

### చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన డా. మట్టా



*సత్తుపల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులు రోజువారి పారిశుధ్య పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం పనులకు వెళ్లి పనిచేస్తుండగా విశాఖ పట్టణం నుండి ఖమ్మ వైపు వెళ్తున్న లారీ పట్టణంలోని బాలాజీ థియేటర్ సమీపానికి రాగానే వెనుక నుండి వచ్చిన లారీ ఢి కొట్టడంతో ముగ్గురు కార్మికులకు గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. బాలాజీ థియేటర్ ఎదురుగా ఉన్న ఫుట్‌పాత్‌ల వద్ద ముగ్గురు కార్మికులు పారిశుధ్య కార్యక్రమాలు చేస్తుండగా వైజాగ్ నుండి ఖమ్మం వెళ్తున్న లారీ పని చేస్తున్న కార్మికులను వెనుక నుండి ఢీ కొట్టడంతో పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఇరుపులపాటి వెంకటేశ్వరరావు, తడికమళ్ల మరియమ్మ, వెంగళరావు నగర్‌కు చెందిన తాళ్ల వెంకటమ్మలకు గాయాలైనాయి. గాయాలైనటువంటి కార్మికులను సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి పంపించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఈ సమాచారం త తెలిసిన వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, సొసైటీ గాదె చె న్నారావు, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్‌లు చికిత్స పొందుతున్నటువంటి కార్మికులను పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలందించాలని డా. దయానంద్ వైద్యులను కోరారు. బాధితులను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నిర్సంహారావు, కమల్ పాషా, పింగలి శామ్యూల్ తదితరులున్నారు.

## కోల్ ఇండియా బాడీ బిల్డింగ్‌లో విజేతగా "రామకృష్ణ"



*సత్తుపల్లి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టుగనిలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ కోల్ ఇండియా బాడి బిల్డింగ్ విభాగంలో

మిస్టర్ కోల్ ఇండియా 75 కేజీల కేటగిరిలో గోల్డ్, ఓవర్ ఛాంపియన్ షిప్‌లో ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్‌గా రామకృష్ణ విజేతగా నిలిచినందుకు మంగళవారం ఐఎన్‌టియసి నేతలు ఘనంగా సన్మానించడం జరిగింది. జేవీఆర్ ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రామకృష్ణను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇలాంటి క్రీడా కారులు ఉండటం వల్ల సింగరేణికి మణిహారం అని క్రీడాకారులను సింగరేణి యాజమాన్యం ప్రోత్సహించినట్లయితే మరిన్ని మెడల్స్ తీసుకొచ్చే అవకాశం ఉందని తీగల క్రాంతి కుమార్, రామారావులు అన్నారు. క్రీడా కారులను ఐఎన్‌టియుసి సంఘం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి బ్రాంచ్ నాయకులు నాగప్రసాద్, కాసర్ల సమ్మయ్య, రామారావు (జేవీఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ), నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ జేవీఆర్ సిహెచ్‌పి), బాలాజీ ఫిట్ సెక్రటరీ (కిష్టారం ఓసి), అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, ఐవి రెడ్డి, ఆ సంఘం నాయకులు మురళీ, శ్రీనివాస్, సత్యనారాయణ, పొట్టి కిరణ్, నరేందర్, కొమరయ్య, రామ్ సింగ్, లింగమూర్తి, రాంబాబు, రామచందర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం





*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*
అందరికి ఆరోగ్యంను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖమ్మం అడిషనల్ డిఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ బి.సైదులు అన్నారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం సందర్శించారు.వైద్యశాల నిర్వహణ,సిబ్బంది పనితీరు,రోగులకు అందిస్తున్న వైద్యసేవలను పర్యవేక్షించారు.గర్భిణీ మహిళలు రక్తహీనత భారీన పడకుండా చేపడుతున్న చైతన్య కార్యక్రమాలను డాక్టర్ నెల్లూరి చందన ను అడిగితెలుసుకున్నారు.రికార్డులు,రిజిష్టర్లను పర్యవేక్షించారు.అనంతరం డాక్టర్ చందన అధ్యక్షతన గర్భిణీ మహిళల ఆరోగ్యం,వారికి అందజేస్తున్న వైద్యసేవలు,రక్తహీనత నివారణ చర్యలపై వైద్యఆరోగ్య,ఐసిడిఎస్,సెర్ప్ సిబ్బందితోనిర్వహించిన మండల స్థాయి సమన్వయ సమావేశంలో వారు ప్రసంగించారు.గర్భిణీ మహిళలు సర్కార్ వైద్యశాలలోనే ప్రసవాలు చేయించుకోవడం ఎంతో ఆరోగ్యదాయకం అన్నారు.గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత భారీన పడవద్దు అన్నారు.సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలని అన్నారు.ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు,గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్‌ఎంపిలు నిబంధనలకు లోబడి నడుచుకోవాలని,ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మోతాదుకు మించి ఇంజెక్షన్లు,మందులు ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆర్‌ఎంపిలు ప్రథమ చికిత్స కేపరిమితం కావాలన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ ఎన్.చందన,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి,సిడిపివో ఎన్.దయామణి,సిహెచ్‌వో కె.సుధారాణి,హెచ్‌ఇవో కారుపోతుల వెంకటేశ్వర్లు,సూపర్ వైజర్లు రాధాకృష్ణ, జె. శ్రీనివాసరావు, నరేంద్ర నాయక్, ఎం. లక్ష్మి, వైద్య సిబ్బంది,అంగన్‌వాడి సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షణికావేశం కు లోనై ఆత్మహత్య

*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*



కుటుంబ కలహాలతో క్షణికావేశంకు లోనై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై బి.సాయికుమార్ కధనం మేరకు ఇలా ఉన్నాయి.దేవెండ్ల సీతయ్య (50) కుటుంబ కలహాలతో క్షణికావేశంకు లోనై పురుగు మందు సేవించి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని కుమారుడు ఉదయ్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహంకు పోస్టుమార్టమ్ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైసాయికుమార్ మంగళవారం తెలిపారు.

## గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*



గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.తేనె నాగయ్య (60) అదే గ్రామానికి చెందిన గుగులోత్ రవి మోటార్ సైకిల్ పై పండితాపురం ఫంక్షన్ హాల్ నుండి ఇంటికి వెళ్లుతుండగా వెనుక నుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొంది.దీంతో నాగయ్య తలకు బలమైన గాయాలు కావడంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మంవైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని సోదరుడు తేనె నారాయణ స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టు మార్టమ్ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

## టిఎన్‌జిఓస్ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులుగా అవినాష్‌యాదవ్, రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*
టిఎన్‌జిఓస్ నేలకొండపల్లి యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులుగా బుసాని అవినాష్‌యాదవ్, అల్లం రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం జిల్లా అడహక్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లి యూనిట్ ఎన్నికలు జరిగాయి. ఈ నూతన కమిటీ కోశాధికారిగా చలపతిరావుతో పాటు మరొక 12మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ పదవీకాలం మూడేళ్ళ పాటు కొనసాగుతుంది. ఈ కమిటీ ఎన్నికల అధికారిగా బి.నాగేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓస్ జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, సభ్యులు జడ్‌ఎస్ జయపాల్ విజయకుమార్, కొమరగిరి దుర్గాప్రసాద్, ఎస్.లలితకుమారి, జిల్లా నాయకులు పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, నేలకొండపల్లి యూనిట్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన టిఎన్‌జిఓస్ నేలకొండపల్లి యూనిట్ కార్యవర్గంను టిఎన్‌జిఓస్ జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

## కామేపల్లిలో విజయవంతంగా ముగిసిన మంచినీటి సహాయకుల శిక్షణ తరగతులు



*కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*
కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు మండల స్థాయిలో 4రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు మంగళవారం విజయవంతంగా ముగిశాయి.మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవీ మధుసూదన్,మిషన్ భగీరథ డిఇఇలు నర్సింహారావు,మురళీకృష్ణ,ఎంపిడివో జి.రవీందర్,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి,స్థానిక ఏఈ బి.సతీష్ శిక్షణ తరగతులు



నిర్వహించారు.త్రాగునీటి ప్రాముఖ్యత,వినియోగం పై సంపూర్ణ అవగాహన కల్పించి చైతన్య పరిచారు.ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించాలని అన్నారు.ప్రతి గ్రామ పంచాయితీ సిబ్బంది నుండి ఒకరికి మంచినీటి నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగింది.నీటి నాణ్యత, క్లోరినేషన్, చేతి పంపుల రిపేర్,బోర్ మోటార్‌లు, పైపులైన్ లీకేజీ పనుల నిర్వహణపై ప్రత్యక్ష పద్దతిలో అవగాహన కల్పించడం జరిగింది.శిక్షణ పొందిన మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో వర్క్ఇన్స్‌పెక్టర్ కె.అంజంరాజు,మిషన్ భగీరథ మండల గ్రిడ్ సూపర్‌వైజర్ చిలుముల రమేష్,ఫిట్టర్ చల్ల లక్ష్మయ్య,బొరిగొర్ల వెంకటేశ్వర్లు, మండల పరిధిలోని మంచినీటి సహాయకులు జర్పుల హేమ్లా,మూడు సురేష్,పెరుగు శ్రీను,శీలపాక శేషయ్య,మల్లెంపాటి వెంకటేశ్వర్లు,నరాటి నాగేశ్వరావు,ఏపూరి ఉపేందర్,హతిరాం,భద్యా,చిప్పలపల్లి సత్యం,నాగపూరి వంశీ,సుదర్శన్, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మాతృత్వంను మంట గల్పిన ఓమాతృమూర్తి

*-నడిబజారులో మగ మృతశిశువు లభ్యం-పోలీసులు విచారణ*

*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*



మాతృత్వం మంట గల్చి పోయింది. సభ్య సమాజం సిగ్గు పడే విధంగా అపు డే పుట్టిన ఓ మృతశిశువును మాతృత్వంకు మచ్చతెచ్చే ఓమహాతల్లి నడిబజారులో వదిలి వెళ్ళింది. ఏతల్లి కడుపున పుట్టాడో తెలియదు కానీ, ఏకంగా మగ మృతశిశువును నడి బజారు లోని ఒక ఇంటి వద్ద కనికరం లేని ఓమాతృమూర్తి నిర్దాక్ష్యణంగా వదిలి వేసిన సంఘటన మంగళవారం చెన్నారం గ్రామంలో సంచలనం కల్గించింది. మాతృత్వం ఉన్న ఏతల్లి చేయని ఘోరతప్పిదం సదరు మాతృమూర్తి చేసింది. ఏకష్టం వచ్చిందో తెలియదు కానీ, అప్పుడే పుట్టిన మృతశిశువును ఆమాతృమూర్తి ఒక ప్లాస్టిక్ ఇస్తరులో పెట్టి ఓ ఇంటి వద్ద వదిలేసి వెళ్ళింది. ఇలా ఎందుకు చేసిందో ఎవ్వరికి తెలియదు. ప్రొద్దునే ఆఇంటి వారు తమ ఇంటి ముంగిట పడి ఉన్న ఆమృత శిశువును చూసి చాలా కంగారు పడ్డారు. మగ మృతశిశువును ఆకన్నతల్లి సోమవారం అర్ధరాత్రి పడవేసి వెళ్ళి ఉంటుందని గ్రామస్తులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఆనోటా ఈనోటా పడి గ్రామంలో దావానలంగా వ్యాపించింది. అంతే సంగతులు..గ్రామంలోని ప్రజలు అందరూ ఈ సంఘటనను చూసేందుకు తరలివచ్చారు. ఈ సంఘటనకు పాల్పడిన పేరు తెలియని ఆమాతృమూర్తిని మహిళలు తీవ్ర శాపనార్ధాలు పెట్టారు. ఇది కాస్తా నేలకొండపల్లి పోలీసులకు సమాచారం అందటంతో హుటాహుటిన చెన్నారం గ్రామం లోని సంఘటనా స్ధలంకు వారు చేరుకుని విచారణ చేస్తున్నారు. గ్రామంలోని ఆర్‌ఎంపిలను, ఆఇంటి చుట్టుప్రక్కల వారిన పోలీసులు వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. ఈ మృతశిశువును ఏతల్లి కన్నదో, ఎందుకు ఆఇంటి ముందు పడవేసిందో కానీ పోలీసుల ధర్యాప్తులో తేలాల్సి ఉంది.


## 12వందల మంది భక్తులకు అన్నదానం



*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*
శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం బైరవునిపల్లి గ్రామం లోని శ్రీప్రసన్నాంజనేయాస్వామి దేవాలయ ం వద్ద 12వందల మంది భక్తులకు అన్నదానం చేసారు. గ్రామంకు చెందిన పోలంపల్లి సూర్యనారాయణ, సూరమ్మ దంపతులు ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బైరవునిపల్లి గ్రామంకు చెందిన పెద్దలు గోళ్ళ శ్రీనివాసరావు, మరికంటి రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదుర్గామాతకు పూజలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:*



శ్రీదుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి లోని రావిచెట్టు బజారు లోగల పాతపోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత విగ్రహం వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాజపుత్ర సత్యనారాయణసింగ్ దంపతులు, పలువురు భక్తులు పాల్గొని పూజలు చేసారు.

# జిల్లాలో భట్టి, పొంగులేటి విస్తృత పర్యటన





**జిల్లాలో సమీక్ష సమావేశాలు**

**బీఆర్ఎస్‌ను తూర్పారపట్టిన మంత్రులు**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు అబద్దపు మాటలు అవినీతితో ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. మంగళవారం జిల్లాలో ఒక వైపు మల్లు భట్టి విక్రమార్క అధికారులతో సమీక్ష సమావేశాన్ని కలెక్టరేట్‌లో నిర్వహించగా మరో వైపు పొంగులేటి పాలేరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలతో పాటు తల్లాడ, కొత్తగూడెంలో విస్తృతంగా పర్యటించారు. ఇరువురు మంత్రులు కూడా బీఆర్ఎస్ పాలననే టార్గెట్‌గా చేస్తూ ప్రసంగించారు. రెవెన్యూ రికార్డుల అప్‌డేట్ పేరుతో బీఆర్ఎస్ పాలకులు తమ బీనామీలకు భూమిని బదలాయింపు చేశారని చెరువులను ఆక్రమించుకున్నారని వాటిని అక్రమ గుర్రెన చెరువులను విముక్తి చేసే పనిలో మేముండగా బీఆర్ఎస్ నేతలు వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు అలాగే ఇండ్లు కొట్టుకుపోయిన వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించడంలో అగ్రభాగంలో ఉన్నామన్నారు.గత పాలకులు వరదల వల్ల నష్టపోయిన బాధితులకు జిల్లాలో హామీ ఇచ్చారే కాని అమలు చేయలేదని విమర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లు రహదారులు కొట్టుకుపోయాయని విద్యుత్‌శాఖలో కూడా తీవ్ర స్థాయిలో నష్టం జరిగిందని వాటన్నింటిని పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు. కనీసం గత ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు భోజన బిల్లులు కూడా చెల్లించకలేకపోయిందని విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేకపోయిందని వారు విమర్శించారు. అక్టోబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని పైలట్ ప్రాజెక్టు క్రింద కుటుంబ కార్డు అందజేసేందుకు సర్వే జరుతుందని పేర్కొన్నారు. రూ. 2లక్షల వరకు రుణాలు ఉన్న కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదని అలాంటి వారు భయపడాల్సిన అవసరం లేదని త్వరలోనే అర్హులందరికి రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు.

## నా భద్రత కంటే క్షతగాత్రుని ప్రాణాలు ముఖ్యం

**మరోమారు మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి**

**కరుణగిరిలో రోడ్డు ప్రమాదం**

**కాన్వాయ్ ఆపి క్షతగాత్రున్ని ఆసుపత్రికి తరలించిన మంత్రి**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:



అరె బాబు ఏమైంది.. దెబ్బ లు బాగా తగిలినట్లు ఉ న్నాయి. ఏం కాదులే నేనున్నా ముందు అతన్ని కారు ఎ క్కించండి.. ఎవరమ్మా అక్కడ త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లండి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఆ కారుకు పోలీస్ఎస్కార్ట్‌ను పంపండని మంత్రి పొంగులేటి అన్నారు. ఇది గమనించిన స్థానికులు మానవత్వానికి మారుపేరు పొంగులేటి శ్రీనన్న అంటూ పేర్కొన్నారు. వివరాల్లోకెళితే తిరుమలాయపాలెం మండలం పర్యటనను ముగించుకుని ఖమ్మంలోని తన క్యాంపు ఆఫీసుకు మంత్రి పొంగులేటి వస్తున్న సమయంలో కరుణగిరి వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దీనిని గమనించిన మంత్రి తన కాన్వాయ్‌ను ఆపి క్షతగాత్రుని దగ్గరకు వెళ్లి పరామర్శించారు. వెంటనే రక్తపు మరకలతో ఉన్న అతనిని కిమ్స్ ఆసుపత్రికి తరలించామని ట్రాఫిక్ సిఐ సాంబశివరావును ఆదేశించడమే కాకుండాతన కోసం వచ్చిన ఎస్కార్ట్ వాహనాన్ని ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా బాధితుని వెంట పంపమని సూచించారు. వెంటనే సిఐ తన సిబ్బంది ద్వారా బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# నేడే అంకుర హాస్పిటల్ ప్రారంభం



**ముఖ్య అతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మంత్రులు తుమ్మల, పొంగులేటి, నిమ్మల రామానాయుడు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు**

**ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రజల ముందుకు**

**వివరాలు వెల్లడించిన మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్**

ఖమ్మం, అక్టోబర్ 8, ప్రభాతవార్త: అత్యుత్తమ, ఆధునాతన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో ప్రజలకు అంకుర ఆసుపత్రిలో వైద్య సేవలను అందించడం జరుగుతోందని అంకుర హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్ తెలిపారు. ఖమ్మంలో అంకుర నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంకుర హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ వున్నం కృష్ణ ప్రసాద్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 9న బుధవారం ఉదయం 10గంటలకు ఖమ్మంలోని గొరిల్లా పార్క్, సిక్వెల్‌రిసార్ట్స్ సమీపంలో నూతనంగా నిర్మించిన అంకుర హాస్పిటల్‌ను రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిర్మల నాయుడు ప్రారంభోత్సవ వేడుకకు హాజరుకానున్నట్లు తెలిపారు. వీరితో పాటు నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుకచౌదరి, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వి.సుబ్బారావు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణతో పాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ దేశ వ్యాప్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటుగా మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో 14కేంద్రాల్లో వైద్యసేవలు అందించడం జరుగుతోందని ఆయన అన్నారు. అన్ని బ్రాంచిల్లో మొత్తం 1800పడలు ఉన్నట్లుగా ఆయన తెలిపారు.

అందులో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఖమ్మంలో విశిష్ట సేవలు అందిస్తున్న అంకుర ఆసుపత్రి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్న ఉద్దేశ్యంతో నూతన భవనంలో 120 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సరికొత్త అత్యాధునిక సాంకేతికతతో అన్ని వయసుల మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర బృందం నిరంతరం శ్రమిస్తుందన్నారు.



## ధాన్యలక్ష్మి అలంకారంలో అభయమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

**-నేడు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకారాలలో దర్శనమిస్తుండగా ... మంగళవారం ధనలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులకు అభయమిచ్చారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని ధనలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం శ్రీరామాయణంలోని బాలకాండ పారాయణం చేశారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా ధనలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. అన్ని రకాల ధాన్యాలను ప్రసాదించేది ఈ అమ్మేనని, ఈ అమ్మని ఆరాధిస్తే ఈతి బాధలన్ని తొలగి సమయానికి తగు వానలు కురిసి దేశం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ ప్రధానమైన దేశసౌభాగ్యం కోసం అమ్మవారిని సేవిద్దామని సూచించారు.అనంతరం అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అదేవిధంగా నేడు శ్రీలక్ష్మీతాయారమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**-ఒక మావోయిస్టు మృతి**

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా బెజ్జీ పోలీసు స్టేషన్ పరిధిలోని పామలూరు గ్రామంలో అడవి – కొండలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతిచెందినట్లు సమాచారం. వివరాలలోకి వెళితే సీపీఐ (మావోయిస్టు) పార్టీ కొంట, కిష్టారం ఏరియా కమిటీ సభ్యులు సమావేశమయ్యారనే సమాచారంతో మావోయిస్టులే లక్ష్యంగా కూంబింగ్ చేపట్టగా మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయని పోలీసులు ధృవీకరించారు. కాల్పుల అనంతరం మావోయిస్టులు తప్పించుకోగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కాల్పుల్లో డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్, 206 కోబ్రా, 208 కోబ్రా, 131 సీఆర్‌పీఎఫ్, 212 సీఆర్‌పీఎఫ్ జాయింట్ పార్టీ భద్రతా బలగాలు పాల్గొన్నాయి.

## మావోయిస్టులు దుశ్చర్య

**ఇన్‌ఫార్మర్ నెపంతో గ్రామస్తుడిని హత్యమార్చిన వైనం**

చర్ల, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు కాల్పడ్డారు. వివరాలలోకి వెళితే భూపాలపట్నం పోలీసు స్టేషన్ పరిధిలోని పోసనపల్లి గ్రామానికి చెందిన తాటి కన్నయ్య అనే గ్రామస్తుడిని ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చారు. హత్యకు బాధ్యత వహిస్తూ ఘటనా స్థలం వద్ద హెల్త్ ఏరియా కమిటీ పేరిట కరపత్రాలను వదిలి వెళ్ళారు. కన్నయ్య 2008 నుంచి పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నాడనే కారణంతో హతమార్చినట్లు ఆ కరపత్రంలో పేర్కొన్నారు. కాగా మృతుడి కుటుంబసభ్యులు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.